



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక :67 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ ఆదివారం 10 నవంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :67 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SUN 10 NOVEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




# భవిష్యత్‌లో ఏ ఇజం ఉండదు.. టూరిజం ఒక్కటే ఉంటుంది

- పున్నమి ఘాట్–శ్రీశైలం మధ్య సీప్లేన్ సర్వీసును ప్రారంభించనున్న చంద్రబాబు
- అనంతరం కేంద్రమంత్రులతో కలిసి ప్రయాణం
- రాష్ట్రంలో ధ్వంసమైన వ్యవస్థలను గాడినపెడుతున్నట్టు చెప్పిన సీఎం



విజయవాడ: భవిష్యత్ అంతా పర్యాటకానిదే అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భవిష్యత్‌లో ఏ ఇజం ఉండదు.. టూరిజం ఒక్కటే ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో తొలిసారి పర్యాటకంగా 'సీ ప్లేన్' వినియోగం ఏపీ నుంచి ఆరంభం కానుంది. సీప్లేన్ పర్యాటకాన్ని చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. విజయవాడలోని పున్నమిఘాట్ నుంచి శ్రీశైలం వరకు సీఎం చంద్రబాబు, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు కేంద్ర, రాష్ట్రప్రభుత్వ అధికారులు ఇందులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. తక్కువ సమయంలోనే అత్యున్నత స్థానానికి ఎదిగిన వ్యక్తి రామ్మోహన్ నాయుడు అని కేంద్ర మంత్రివర్గంలో అత్యంత యువకుడాయన అని కొనియాడారు.




వివరాలు 2లో..

## నవంబర్ 11న ఏపీ కేబినెట్ ప్రత్యేక భేటీ



పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నవంబర్ 11న రాష్ట్ర మంత్రిమండలి ప్రత్యేకంగా భేటీ కానుంది. 11న ఉదయం 9 గంటలకు అసెంబ్లీ ప్రాంగణంలోని సీఎం ఛాంబర్ లోనే కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించనుంది. కేబినెట్ ఆమోదించిన అనంతరం శాసనసభలో రాష్ట్ర బడ్జెట్‌ను మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటికే బడ్జెట్‌కు సంబంధించిన ప్రతిపాదనలు, అంశాలను రాష్ట్ర గవర్నర్‌కు మంత్రి పయ్యావుల వివరించారు.

## నాగార్జున సాగర్ వద్ద ఏపీ, తెలంగాణ అధికారుల మధ్య వివాదం



పెన్ పవర్ డెస్క్: ఏపీ, తెలంగాణ అధికారుల మధ్య నాగార్జున సాగర్ వద్ద మరోసారి వివాదం చోటుచేసుకుంది. కుడి కాల్వ వాటర్ రీడింగ్ నమోదుకు తెలంగాణ అధికారులు వచ్చారు. వీరిని ఏపీ అధికారులు అడ్డుకోవడంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ ఘటనపై కేఆర్ఎంబీ యాజమాన్యానికి తెలంగాణ అధికారులు సమాచారమిచ్చారు. ఇరు రాష్ట్రాల అధికారులకు సాగర్ ఎస్ఈ కృష్ణమోహన్ సర్దిచెప్పారు.

## రాష్ట్రానికి పెనుముప్పుగా మారిన డ్రగ్స్..

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన ట్వీట్!



- డ్రగ్స్ విషయమై 'ఎక్స్' వేదికగా స్పందించిన పవన్
- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మార్చిందని ఆరోపణ
- ఇదే ఇప్పుడు రాష్ట్రానికి పెనుముప్పుగా పరిణమించిందంటూ ట్వీట్
- కేంద్ర హోంశాఖ స్పందించి డ్రగ్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

వివరాలు 2లో..

## చాగంటి కోటేశ్వరరావుకు కీలక పదవి... ఏపీ ప్రభుత్వ నిర్ణయం

- ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం
- టికెట్ దక్కని ఆశావహులకు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యం
- నైతిక విలువల సలహాదారుగా చాగంటి నియామకం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైతిక విలువల సలహాదా రుగా ప్రముఖ ప్రవచనక ర్త చాగంటి కోటేశ్వ రరావును కూటమి ప్రభు త్వం నియమిం చింది.

వివరాలు 2లో..

## ఏపీ అసెంబ్లీ సంయుక్త కార్యదర్శి ఎం.విజయరాజు సస్పెన్షన్

- అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పేరు మీద డీజీపీకి లేఖ రాసిన విజయరాజు
- తీవ్రంగా పరిగణించిన అసెంబ్లీ సెక్రటరీ జనరల్
- గవర్నర్ సిఫారసులతో విజయరాజుపై వేటు




వివరాలు 2లో..

## పితృస్వామ్యమే అడ్డుపడితే ఇందిరాగాంధీ ప్రధాని ఎలా కాగలిగారు?



పెన్ పవర్ డెస్క్:మన దేశంలో మహిళలు ఎదగకుండా పితృస్వామ్య వ్యవస్థ అడ్డుపడిందే నిజమైతే ఇందిరాగాంధీ ప్రధాని ఎలా కాగలిగారని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రశ్నించారు. బెంగళూరులో సీఎంఎస్ బిజినెస్ స్కూల్ విద్యార్థులతో జరిగిన సమావేశంలో మహిళా సాధికారత, పితృస్వామ్యంపై ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థి మహిళా సాధికారత గురించి ప్రశ్నించారు.

వివరాలు 2లో..

- పితృస్వామ్యం అనేది వామపక్షాలు కనిపెట్టిన భావన అన్న కేంద్రమంత్రి
- అద్భుతమైన పడికట్టు పదాలకు మోసపోవద్దని సూచన
- పితృస్వామ్యం మీ కలలను సాధించకుండా నిలువరించలేదని వ్యాఖ్య

## అమరావతిలో సీప్లేన్ డెమో మనందరికీ గర్వకారణం

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



- దేశంలో సీప్లేన్ రంగానికి చాలా పొటెన్షియల్ ఉందన్న మంత్రి
- చంద్రబాబు ఆశీర్వాదంతో సీప్లేన్ రీలాంచ్ జరుగుతోందని వ్యాఖ్య
- డ్రోన్ల నుంచి సీప్లేన్ దాకా ఎన్నో అద్భుత కార్యక్రమాలకు వేదికగా పున్నమి ఘాట్

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# పెళ్లిళ్లు... ఆలస్యమే ప్రధాన సమస్య

నిరుద్యోగం.. పడిపోతున్న రూపాయి.. ధరల పెరుగుదల.. ప్రమాదకరంగా ఆర్థిక పరిస్థితి.. అసలు ఇవేవీ సమస్యలు కావు. యువకులకు సరైన సమయంలో పెళ్లి కాకపోవడమే ఇప్పుడు అసలైన సమస్య. పెళ్లి కాని ప్రసాద్ లు పెరిగిపోతున్నారు.. ఇది ఇండియాలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఉంది. ఇందుకు తగ్గట్టుగానే ప్రతి దేశంలో జనాభా తగ్గుదల కనిపిస్తుంది. ముఖ్యంగా జపాన్ లో అయితే పెళ్లి, పిల్లలు, సంసారం అనే వాటికి దూరం అయ్యారు విలాసవంతమైన జీవితాన్ని కోరుకుంటున్నారు. పెద్ద ఫ్లాటూ కారూ అంటూ ఆదాయానికి మించి ఖర్చు చేసి చివరికి పరిస్థితి చేయి దాటిపోయాక ఒత్తిడికి లోనవుతుంటారు. ఆ ప్రభావమంతా భాగస్వామి మీద పడుతుంది. గొడవలు మొదలవుతాయి. చివరికి– నీవల్లే అంటే కాదు నీవల్లే అని ఆరోపించుకుంటూ సమస్యను తెగేదాకా లాగుతున్నారు. ఇద్దరూ ఉద్యోగం చేస్తుంటే ఇంటికి రాగానే అతడు టీవీ దగ్గర కూర్చుంటాడు. వచ్చీ రావడంతోనే మళ్లీ వంటింట్లోకి వెళ్లి పనిచేయడానికి ఆమె చికాకుపడుతుంది. మాటామాటా పెరుగుతుంది. మనసు విరిగిపోతుంది. బంధం పట్ల అసంతృప్తి పేరుకుపోతుంది. చాలాసార్లు తల్లిదండ్రుల జోక్యమూ పెద్ద సమస్యగా మారుతోంది. ఇద్దరికీ ఉద్యోగం ముఖ్యం. కెరీర్‌లో పైకెదగాలని ఆశపడుతూ ఆ క్రమంలో అనుబంధానికి ప్రాధాన్యమివ్వడం లేదు. చిన్న చిన్న అభిప్రాయభేదాలొచ్చినప్పుడు కూర్చుని మనసు విప్పి మాట్లాడుకునే పరిస్థితి ఉండటం లేదు. ఇప్పటి యువతరం అలవాట్లూ కొంతవరకు కుటుంబజీవనాన్ని ఇబ్బందిపెడుతున్నాయి. ఆలస్యంగా పడుకోవడం, ఆలస్యంగా లేవడం, పబ్బులూ క్లబ్బులూ, సిగరెట్టూ మద్యంలాంటివీ... గొడవలకు దారితీసి చినికి చినికి గాలివానని చేస్తున్నాయి. సంబంధాలు చూసుకునేటప్పుడు చదువూ హోదా అందచందాలు లాంటివి చూస్తున్నారు కానీ కంపాటిబిలిటీ గురించి ఆలోచించడం లేదు. యువత కూడా భాగస్వామిని ఎంచుకునేటప్పుడు ఆశయాలకు ప్రాధాన్యమివ్వాలో అభిరుచులకు ప్రాధాన్యమివ్వాలో తెలుసుకోలేకపోతున్నారు. లైంగిక సమస్యలూ ఈమధ్య విడాకులకు కారణమవుతున్నాయి. సమస్యని దాచి పెళ్లి చేసుకోవడంవల్ల తర్వాత అది విడాకులకు దారితీస్తోంది. ముఖ్యంగా జపాన్ దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని అబ్బాయిలను పెళ్లి చేసుకునేందుకు కొత్త స్కీం తీసుకొచ్చింది అక్కడి ప్రభుత్వం. ఈ స్కీం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జపాన్ దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని అబ్బాయిలను.. అమ్మాయిలు పెళ్లి చేసుకుంటే మన భారత కరెన్సీలో మూడున్నర లక్షల రూపాయలు ఇవ్వనున్నారు. జపాన్ దేశం కరెన్సీలో 6 లక్షల యెన్ లు.. ఈ డబ్బులు అమ్మాయిల బ్యాంక్ అకౌంట్ లో వేస్తారు. ఈ స్కీం తీసుకురావటానికి కారణం లేకపోలేదు. జపాన్ లో గ్రామీణ ప్రాంతాల్లో జనాభా సంఖ్య భారీ స్థాయిలో తగ్గిపోతుంది. అందరూ పట్టణాలు, నగరాలకు వలస వెళుతున్నారు. దీన్ని అరికట్టి.. గ్రామీణ ప్రాంతాల్లో జనాభా సంఖ్య పెంచటమే ఈ పథకం ఉద్దేశం. జపాన్ దేశంలోని ఏ ప్రాంతం అమ్మాయి అయినా సరే.. గ్రామీణ ప్రాంతంలోని అబ్బాయిని మ్యారేజ్ చేసుకుని.. అక్కడే నివాసం ఉండాలి. అక్కడే పిల్లలను కనాలి అన్నమాట. దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య" ఇవీ మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో శరద్ పవర్ పార్టీకి చెందిన అభ్యర్థి రాజే సాహెబ్ దేశ్ ముఖ్ చేసిన వ్యాఖ్యలు. సహజంగా ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రజలకు వరాలు ఇస్తుంటాయి. అరచేతిలో స్వర్గాన్ని చూపిస్తుంటాయి. సంక్షేమ మంత్రాన్ని పటిస్తుంటాయి. ఉచితాల తాయిలాలను వేస్తుంటాయి. కానీ, ఇదంతా రొటీన్ అయిపోయింది. ఇలాంటి సమయంలో మన దేశం ఎదుర్కొంటున్న అసలైన సమస్యను శరద్ పవర్ పార్టీకి చెందిన అభ్యర్థి రాజే సాహెబ్ దేశ్ ముఖ్ తెరపైకి తెచ్చారు. ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థి పార్టీల మీద విమర్శలు చేయకుండా.. అసలైన సమస్యను ప్రస్తావించారు. "వయసు వచ్చిన యువకులకు పెళ్లి చేస్తానని.. జీవన ఉపాధిని కూడా కల్పిస్తానని" ఆయన ఎన్నికల ప్రచారంలో చెప్పడం దేశవ్యాప్తంగా చర్చకు కారణమవుతోంది. నిజానికి దేశంలో నిరుద్యోగం ఎక్కువగా ఉంది. ఆర్థిక అంతరం పెరిగిపోయింది. ఇంకా చెప్పాలంటే అనేక సమస్యలు ఉన్నాయి. కానీ వాటన్నింటికీ మించి ఈడు వచ్చిన యువకులకు పెళ్లిళ్లు కాకపోవడం అనేది అతిపెద్ద సమస్యగా మారింది. కేవలం దక్షిణాది రాష్ట్రాలలోనే ఈ సమస్య లేదు. ఉత్తరాది, ఈశాన్య రాష్ట్రాల్లో కూడా ఈ సమస్య ఉంది. కేవలం ఆదివాసి, ఆదిమ జాతులలోనే ఈ సమస్య లేదు..ఇటీవల ఓ సంస్థ నిర్వహించిన సర్వే ప్రకారం గత 10 ఏళ్లలో పెళ్లికాని యువకుల సంఖ్య దేశంలో పెరుగుతున్నట్టు తెలుస్తోంది. ఒకప్పటిలాగా అమ్మాయిలు పెద్దల మాట విని.. వారు సూచించిన అబ్బాయిని చేసుకునే పరిస్థితి లేదని తెలుస్తోంది. "ఉద్యోగం, కెరియర్, ఆర్థిక స్థిరత్వం, దురలవాట్లు లేనివారిని అమ్మాయిలు కోరుకుంటున్నారు. అన్ని విషయాలలోనూ ఒక స్పష్టతతో వ్యవహరిస్తున్నారు. ఒకవేళ కట్టుకున్నవాడు పెత్తనం చేసినట్టు కనిపిస్తే.. మొహమాటం లేకుండా దాంపత్యానికి వీడ్కోలు పలుకుతున్నారు. అందువల్లే చాలామందికి పెళ్లిళ్లు కావడం లేదు. ఫలితంగా చాలామంది యువకులు ఒంటికాయ శొంఠి కొమ్ము జీవితానికి అలవాటు పడుతున్నారని" ఆ సంస్థ తన సర్వేలో ప్రకటించింది. భ్రూణ హత్యలు పెరిగిపోవడం.. ఆడపిల్లలను ఎక్కువగా కనకపోవడం.. చాలా రాష్ట్రాలలో లింగ సమానత్వం లేకపోవడం కూడా ఈ సమస్యకు ప్రధాన కారణమని తెలుస్తోంది. ఈ పథకంపై ప్రతిపక్షాలకు విమర్శలకు దిగాయి. మహిళల స్వేచ్ఛకు. సమానత్వానికి ఇది భంగం అంటూ నిరసనలకు దిగారు. ఇక అమ్మాయిలు అయితే రచ్చ రచ్చ చేశారు. మేం అంత తక్కువగా కనిపిస్తున్నామా.. మాకు స్వేచ్ఛ లేదా.. మాకు సొంత ఆలోచన లేదా.. మమ్మల్ని బానిసలుగా చూస్తున్నారా ఆందోళనలకు దిగారు. ప్రభుత్వం ఏదో అనుకుంటో.. అది మరోలా మారిపోయింది. మేం ఎవర్ని పెళ్లి చేసుకోవాలో కూడా ప్రభుత్వమే డిసైడ్ చేస్తుందా అంటూ జపాన్ అమ్మాయి గరం గరం అయ్యారు. దీంతో ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేసింది. ఇదేదో జపాన్ దేశానికే పరిమితం అయిన సమస్యగా చూడాల్సిన అవసరం లేదు.. ఇది భారతదేశంలోనూ ఉన్నదే. రైతు అంటే పిల్లను ఇచ్చే వారు రోజురోజుకు తగ్గిపోతున్నారు. చిన్న ఉద్యోగం అయినా అది టౌన్ లో ఉండాలి.. అబ్బాయి అక్కడే ఉండాలి అనే ఆలోచన బలంగా ఉంది అమ్మాయిల్లో.. ఇది ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోని రైతు బిడ్డలు ఎదుర్కొంటున్న సమస్య. మొత్తంగా చూస్తే శరద్ పవర్ పార్టీకి చెందిన అభ్యర్థి రాజే సాహెబ్ దేశ్ ముఖ్ రేకెత్తించిన విషయం మామూలుది కాదు. అదేదో ఎన్నికల ప్రచారానికి సంబంధించిన స్టంట్ కూడా కాదు. ఈడొచ్చిన యువకులకు పెళ్లిళ్లు సరిగా కాకపోతే అది అంతిమంగా జనాభా పెరుగుదలపై పడుతుంది. జనాభా పెరుగుదల తిరోగమనం దిశగా సాగితే ఆ ప్రభావం దేశ భద్రతపై, ఆర్థిక పరిస్థితి పై పడుతుంది.

# భవిష్యత్‌లో ఏ ఇజం ఉండదు.. టూరిజం ఒక్కటే ఉంటుంది

- మొదటి పేజీ తరువాయి

"సీప్లేన్ ప్రయాణం.. వినూత్న అవకాశమిది. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలి. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుంది. సాంకేతికత చాలా వేగంగా పెరుగుతోంది. దానిని పూర్తిగా వినియోగించుకోవాలి. ఐటీ అంటే ఆనాడు ఎగతాళి చేశారు. ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడ చూసినా మనవాళ్లే ఉన్నారు. అనునిత్యం కొత్త ఆలోచనలు చేయాలి. రాబోయే రోజుల్లో విమానాశ్రయాలే కాకుండా సీప్లేన్ ద్వారా రవాణా సౌకర్యం లభిస్తుంది""రాష్ట్రంలో విధ్వంసమైన వ్యవస్థను బాగుచేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం. ఎంత త్వరగా అనుకున్న ప్రగతిని సాధించాలనేదే ఆలోచిస్తున్నాం. గాడితప్పిన పరిపాలనను సరిచేయడమే నా లక్ష్యం. ఏపీలోని రోడ్లను చూసి అవహేళన చేశారు. పోగొట్టిన బ్రాండ్‌ను తిరిగి తీసుకొచ్చే బాధ్యత తీసుకున్నాం. ప్రజలు గెలవాలి.. ఎన్డీయేకు ఓటేయాలని నేను, పవన్, నరేంద్ర మోదీ కోరాం. ఏపీ ప్రజలు గెలిచారు.. మన రాష్ట్రాన్ని నిలబెట్టారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రజలు ఆక్సిజన్ ఇచ్చారు." అని చంద్రబాబు పేర్కొన్నారు.

**శ్రీశైలం పర్యటన ముగించుకుని తిరిగి సీ ప్లేన్ లో విజయవాడ చేరుకున్న సీఎం చంద్రబాబు**

ఏపీ టూరిజంను కొత్త పుంతలు తొక్కించడంలో భాగంగా, నేడు సీ ప్లేన్ డెమో లాంచ్ చేశారు. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు విజయవాడ నుంచి శ్రీశైలం వరకు సీ ప్లేన్ లో ప్రయాణించారు. చంద్రబాబు శ్రీశైలంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీశైలం పర్యటన ముగిసిన అనంతరం చంద్రబాబు... తిరిగి అదే సీ ప్లేన్ లో ప్రయాణించి విజయవాడ చేరుకున్నారు. సీ ప్లేన్ ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణా నదిపై ల్యాండైంది. కాగా, సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఏపీ టూరిజం పాలసీని ప్రకటిస్తామని వెల్లడించారు. సీ ప్లేన్ సర్వీసులకు భవిష్యత్ ఉంటుందని భావిస్తున్నామని తెలిపారు. ల్యాండింగ్, టేకాఫ్ కూడా నేలపై కంటే నీటిలోనే బాగుంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పర్యాటకానికి అనువైన ప్రదేశాలు ఎన్నో ఉన్నప్పటికీ మార్కెటింగ్ చేసుకోవడంలో మనం విఫలమయ్యామని తెలిపారు. అందమైన ప్రకృతి ఉండే ప్రదేశాల కోసం చాలామంది ఫారెన్ వెళుతున్నారని, ఏపీలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహిస్తే ఆదాయం పెరుగుతుందని అన్నారు.

కాగా, విజయవాడలో సీఎం చంద్రబాబు గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి జనార్ధన్ రెడ్డి, పౌరవిమానయాన శాఖ అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు.

# ఏపీ అసెంబ్లీ సంయుక్త కార్యదర్శి ఎం.విజయరాజు సస్పెన్షన్

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ప్రభుత్వ యంత్రాంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అసెంబ్లీ సంయుక్త కార్యదర్శి ఎం.విజయరాజుపై సస్పెన్షన్ వేటు పడింది. గవర్నర్ ఆదేశాల నేపథ్యంలో, ఏపీ అసెంబ్లీ సెక్రటరీ జనరల్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు. సెక్రటరీ జనరల్ ఢిల్లీలో ఉన్న సమయంలో, ఆయన పేరుతో డీజీపీ కార్యాలయానికి విజయరాజు లేఖ రాసినట్టు గుర్తించారు. గత అసెంబ్లీ చీఫ్ మార్షల్ దియో ఫిలస్ పై అసెంబ్లీలో ఎలాంటి రిమార్కు లేదని విజయరాజు ఆ లేఖలో పేర్కొన్నారు. అప్పటికే దియో ఫిలస్ పై చర్యలు తీసుకోవాలని నివేదిక వచ్చినప్పటికీ, విజయరాజు డీజీపీకి లేఖ రాయడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. తన పేరు మీద లేఖ రాయడం, దియో ఫిలస్ సత్ప్రవర్తనతో కూడిన వ్యక్తి అని విజయరాజు

పేర్కొనడం పట్ల అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఆ మేరకు నివేదికను గవర్నర్ కు పంపించారు. గవర్నర్ సిఫారసుల మేరకు అసెంబ్లీ సంయుక్త కార్యదర్శి విజయరాజుపై వేటు వేశారు.

# పితృస్వామ్యమే అడ్డుపడితే ఇందిరాగాంధీ ప్రధాని ఎలా కాగలిగారు?

- మొదటి పేజీ తరువాయి

దీనిపై నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ... పితృస్వామ్యం అనేది వామపక్షాలు కనిపెట్టిన భావన అన్నారు. అద్భుతమైన పడికట్టు పదాలకు మోసపోవద్దని... లాజికల్‌గా ఉండాలన్నారు. పితృస్వామ్యం మీ కలలను సాధించకుండా నిలువరించదన్నారు.

అదే సమయంలో మహిళలకు తగిన సౌకర్యాలు, సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత, అవశ్యకత ఉందని అంగీకరించారు. మోదీ ప్రభుత్వం ఆవిష్కరణలు చేసే వారికి ప్రోత్సాహాన్ని ఇస్తోందన్నారు.

# అమరావతిలో సీప్లేన్ డెమో మనందరికీ గర్వకారణం

**పెన్ పవర్ డెస్క్:**దేశంలో సీప్లేన్ రీలాం చ్ కు అమరావతి వేదిక కావడం మనం దరికీ గర్వకారణమని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. గుజరాత్ లో జరిగిన తొలి ప్రయత్నంలో పలు ఆటంకాలు ఎదురవ డంతో ఈ ప్రాజెక్ట్ కొంత వెనుకబడిం దని చెప్పారు. వాటర్ ఎయిరోడ్రోమ్ ల విషయంలో ఎదురైన సమస్యలను పరిష్కరించి, ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు గారి సలహాలు, సూచనలతో ప్రస్తుతం సీప్లేన్ డెమోను రీలాంచ్ చేస్తున్నట్లు వివరించారు. ఈమేరకు విజయవాడలోని పున్నమి ఘాట్ వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీప్లేన్ డెమో కార్యక్రమానికి కేంద్ర మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... చంద్రబాబు ఆశీస్సులతో తాను కేంద్ర మంత్రి కావడం, సివిల్ ఏవియేషన్ శాఖ బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ రంగంలోని అవకాశాలన్నింటినీ ఉపయోగించి భారతదేశాన్ని సివిల్ ఏవియేషన్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలని చంద్రబాబు తనకు సూచించారన్నారు. ఆయన సూచనలతో ఛాలెంజింగ్ గా పనిచేయాలని తన శాయశక్తులా కృషిచేస్తున్నట్లు వివరించారు. సివిల్ ఏవియేషన్ అంటే కేవలం ఎయిర్ పోర్టులు, ఎయిర్ ప్లేన్స్ మాత్రమే కాదని మంత్రి గుర్తుచేశారు. ఎయిర్ పోర్టులు లేనిచోట కొత్త వాటిని నిర్మించడం కొంత కష్టమైన పని అని, దీనికి అవసరమైన భూసేకరణ కష్టంగా మారిందని చెప్పారు.

ఈ క్రమంలోనే సీప్లేన్ ద్వారా ప్రయాణికులను చేరవేసే ప్రత్యామ్నాయం ఆలోచించినట్లు తెలిపారు. మన దేశంలోని ఓ చిన్న జిల్లా పరిమాణంలో ఉండే మాల్దీవులలో వందలాది సీప్లేన్ లు నిత్యం ఎగురుతున్నాయని చెప్పారు. మాల్దీవులతో పోలిస్తే భారతదేశంలో సీప్లేన్లకు ఎంతో పొటెన్షియల్ ఉందని వివరించారు. ఈ విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు సూచనలతో సీప్లేన్ లాంచింగ్ లో ఎదురవుతున్న సమస్యలపై నిపుణులతో చర్చించామన్నారు. అవరోధాలను అధిగమించి, నిపుణుల మార్గదర్శకాలతో ఈ రోజు అమరావతిలో సీప్లేన్ డెమో లాంచ్ చేస్తున్నామని మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఎక్కడెక్కడి నుంచో ఈ కార్యక్రమానికి వచ్చారని, వారందరికీ ధన్యవాదాలు అని మంత్రి చెప్పారు.

**చంద్రబాబుపై పొగడ్తల వర్షం**

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తన ప్రసంగంలో ఏపీ సీఎం చంద్రబాబుపై పొగడ్తల జల్లు కురిపించారు. ఆకాశంలో చంద్రుడు ఉంటే భూమికి పున్నమి వెలుగు అని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కు చంద్రబాబు వల్ల వెలుగు అని అన్నారు. చంద్రబాబు తన ఆలోచనలతో అసాధ్యాన్ని సుసాధ్యం చేసే గొప్ప నాయకుడని, ఆయన శిష్యుడ్ని కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. చంద్రబాబుతో కలిసి పనిచేయడమంటే జెట్ స్పీడ్ తో ముందుకు వెళ్లడమేనని, ఆయనను అందుకోవడం అంత తేలిక కాదని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సీప్లేన్ డెమో లాంచింగ్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుని ఇంత చక్కగా నిర్వహించడం సంతోషకరమని రామ్మోహన్ నాయుడు చెప్పారు.

# పాక్‌లోని క్వెట్టా రైల్వే స్టేషన్‌లో బాంబు పేలుడు.. 20 మంది మృతి

**బలూచిస్థాన్ రాజధాని క్వెట్టాలో ఆత్మాహుతి దాడి!**

**తీవ్రంగా గాయపడిన మరో 30 మంది**

**పేలుడు సమయంలో ప్లాట్‌ఫాంపై 100 మంది ప్రయాణికులు**

**గాయపడిన వారిలో మరికొందరి పరిస్థితి విషమం**



పాకిస్థాన్‌లోని క్వెట్టా రైల్వే స్టేషన్ శనివారం బాంబు పేలుడుతో దద్దరిల్లింది. పెషావర్ వెళ్లేందుకు ప్లాట్‌ఫాంపై రైలు సిద్ధంగా ఉన్న సమయంలో ఈ ఘటన జరిగింది. పేలుడులో 20 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు తీవ్రతకు మృతదేహాలు ఎగిరిపడ్డాయి. ఇది ఆత్మాహుతి దాడిలా అనిపిస్తోందని, అయితే నిర్ధారించాల్సి ఉందని క్వెట్టా సీనియర్ ఎస్పీ తెలిపారు. దర్యాప్తు కొనసాగుతున్నట్టు చెప్పారు. బాంబు పేలిన సమయంలో ప్లాట్‌ఫాంపై దాదాపు 100 మంది ఉన్నట్టు ఎస్సెస్పీ తెలిపారు. క్వెట్టా నుంచి రావల్పిండి వెళ్లేందుకు ప్రయాణికులు ప్లాట్‌ఫాంపై వేచి ఉన్న సమయంలో ఈ ఘటన జరిగినట్టు సీనియర్ పోలీస్ అధికారి ఒకరు పేర్కొన్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. పాకిస్థాన్‌లో అత్యంత పేద ప్రావిన్స్ అయిన బలూచిస్థాన్ వేర్పాటువాదులకు అడ్డాగా మారింది. అక్కడి ఉగ్రవాద సంస్థ బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) గతంలోనూ పలుమార్లు దాడులకు పాల్పడింది. పాక్ ఆర్మీ, ఇతర ప్రావిన్సుల్లోని పాకిస్థానీలపై తరచూ దాడులు చేస్తూ ఉనికి చాటుకుంటోంది. ఈ ఏడాది ఆగస్టులో 39 మందిని దారుణంగా హత్య చేసింది. ఇటీవలి కాలంలో ఇదే అతిపెద్ద దాడి.

# రాష్ట్రానికి పెనుముప్పుగా మారిన డ్రగ్స్..

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాదకద్రవ్యాల విషయమై 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మార్చిందని ఆరోపించారు. ఇదే ఇప్పుడు రాష్ట్రానికి పెనుముప్పుగా పరిణమించిందని ట్వీట్ చేశారు. కేంద్ర హోంశాఖ స్పందించి డ్రగ్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. "రాష్ట్రంలో డ్రగ్స్ పెనుముప్పుగా మారింది. మునుపటి అవినీతి, నేర పాలన నుండి సంక్రమించిన మరొక వారసత్వ సమస్య. రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా, గంజాయి సాగు, సంబంధిత నేర కార్యకలాపాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాలి. కొంతకాలం క్రితం విశాఖపట్నంలో సీజ్ చేసిన డ్రగ్స్ లింకులు విజయవాడలోని ఒక వ్యాపార సంస్థలో తేలాయి. ఇలాంటివి ఇంకా చాలా ఉన్నాయి. గత పాలనలో డ్రగ్ మాఫియా బాగా అభివృద్ధి చెందింది. నేరగాళ్లను కట్టడి చేసేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. దీనికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అవసరం" అని జనసేనాని ట్వీట్ చేశారు. ఇప్పుడీ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# రోప్ వేలో శ్రీశైలం ఆలయం వద్దకు సీఎం చంద్రబాబు... మల్లన్న దర్శనం

**విజయవాడ నుంచి శ్రీశైలంకు సీప్లేన్ లో చేరుకున్న చంద్రబాబు**

**శ్రీశైలం ఆలయంలో చంద్రబాబుకు పూర్ణకుంభ స్వాగతం**

**ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన సీఎం**



ఏపీ సీఎం చంద్రబాబు ఇవాళ విజయవాడ నుంచి శ్రీశైలంకు సీప్లేన్ లో ప్రయాణించారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి సీప్లేన్ డెమో లాంచ్ చేసిన చంద్రబాబు... ఆ సీప్లేన్ లోనే శ్రీశైలం చేరుకున్నారు. అక్కడ్నించి రోప్ వే ద్వారా శ్రీశైలం ఆలయానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆలయ వర్గాలు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికాయి. చంద్రబాబు ఇక్కడి భ్రమరాంబికా మల్లికార్జునస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు చంద్రబాబుకు వేదాశీర్వచనంతోపాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారులు సీఎంకు స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ పర్యటన సందర్భంగా సీఎం చంద్రబాబు పంచెకట్టులో ప్రత్యేకంగా కనిపించారు.

# చాగంటి కోటేశ్వరరావుకు కీలక పదవి... ఏపీ ప్రభుత్వ నిర్ణయం

- మొదటి పేజీ తరువాయి

నామినేటెడ్ పదవుల నియామకానికి సంబంధించిన జాబితాను ప్రభుత్వం నేడు విడుదల చేసింది. చాగంటిని నైతిక విలువల సలహాదారుగా నియమించారు అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా పోటీ చేసిన విషయం తెలిసిందే. పొత్తులో భాగంగా పలు నియోజకవర్గాల్లో అభ్యర్థులను సర్దుబాటు చేశారు. దీంతో పలువురు ఆశావహులకు టికెట్ దక్కలేదు. అప్పుడు

టికెట్ దక్కని నేతలకు ప్రస్తుతం నామినేటెడ్ పోస్టులలో ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. నామినేటెడ్ పోస్టులకు సంబంధించిన నియామకపు ఉత్తర్వులతో జీవో విడుదల చేసింది.

# సోమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మంత్రి సుభాష్.

**కె గంగవరం పెన్ పవర్ నవంబర్ 9:**కె గంగవరం మండలం దంగేరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా సమేత సోమేశ్వర స్వామివారి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గంగవరం గ్రామంలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



10 YEAR ANNIVERSARY 2014 - 2024

పెన్ పవర్

ఉభయ గోదావరి

కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు



# తాను చదువుకున్న కాలేజీకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి సుభాష్

**అమలాపురం టౌన్ పెన్ పవర్ నవంబర్9:**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు అరుదైన గౌరవం లభించింది. తాను చదువుకున్న కళాశాలకే రాష్ట్ర మంత్రిగా, ముఖ్యఅతిథిగా హాజరైన సంఘటన అమలాపురంలో చోటుచేసుకుందిలి. తమ కళాశాలలో చదువుకుని, మంత్రి హోదాలో కళాశాలలో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావడం అటు కళాశాల యాజమాన్యం ఇటు విద్యార్థి లోకంలో ఆనందానికి అవధులు లేకుండా పోయిందిలి వివరాల్లోకెళ్తే శనివారం అమలాపురం ఎస్ కె బీ ఆర్ కళాశాలలో “చదువుల కోసం పని” ఆవిష్కరణ సభ జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సుభాష్ హాజరయ్యారులి అలాగే అమలాపురం ఎంపీ హరీశ్ మాధుర్ ఎమ్మెల్సీలు సూర్యనారాయణ రావు, ఇజ్రాయిల్ కూడా హాజరయ్యారులి. మంత్రి సుభాష్ కళాశాల ప్రాంగణంలో ప్రవేశించగానే మాకళాశాల పూర్వపు విద్యార్థి అంటూ విద్యార్థులు కేరింతలు కొడుతూ మంత్రి సుభాష్ కు స్వాగతం చెబుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. స్వాగత ద్వారాలు, ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి కాలేజీ యాజమాన్యం తమ ఆనందాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం మంత్రి సుభాష్ కళాశాలలో ఏర్పాటుచేసిన “చదువుల కోసం పని” శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తదనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తాను చదువుకున్న కళాశాల కి మంత్రి హోదాలో రావటం, విద్యార్థులతో మమేకం అవ్వటం జీవితంలో మరపురాని అనుభూతిని మిగిల్చిందన్నారులి. ఈ సంతోషం పది కాలాలు పదిల పరచు కుంటానన్నారు. విద్యార్థి దశ ప్రతి ఒక్కరి జీవితంలో మధురమైన క్షణాలని మంత్రి తన విద్యార్థి దశను జ్ఞాపకం చేసుకున్నారు లివిద్యార్థులు

అందరూ చక్కగా చదువుకుని ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్న రంగాల్లో ప్రావీణ్యం సంపాదించి ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. లితల్లిదండ్రులు తమ పిల్లల పై పెట్టుకున్న ఆశలను అడియాసలు చేయకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకొని జీవిత కలలను సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యకు సంబంధించి ఏ కార్యక్రమం చేపట్టిన తన పూర్తి సహకారం అందిస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ రావు, ఇజ్రాయిల్, మాట్లాడుతూ ఒక ప్రణాళిక ద్వారా చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలని కోరారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు చెప్పిన గురువులను ఎన్నడు మరచిపోకూడదని హితవు పలికారు. కళాశాల కరస్పాండెంట్ ఎన్ సుబ్బరాజు,ప్రిన్సిపల్ ఎన్. శ్రీనివాస్ రావు, బంగార్రాజు, దత్తు, కామేశ్వరరావు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నార

# ఓటు నమోదు, సవరణ ప్రక్రియ పగడ్బందీగా నిర్వహించాలి: నాయక్







● కలెక్టర్, ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో నాయక్ సమీక్ష

**పోడూరు (భీమవరం) పెన్ పవర్, నవంబర్ -9:**కొత్త ఓటు నమోదు, సవరణల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఓటర్ల సంక్షిప్త సవరణ -2025 రోల్ అబ్జర్వర్, పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్ శాఖల సెక్రటరీ ఏం.ఏం నాయక్ ఆదేశించారు.శనివారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో ఆయన జిల్లా కలెక్టర్ సిహెచ్. నాగరాణి, ఈఆర్వోలు, ఏఈఆర్ఓలతో ఓటర్ల జాబితా సవరణపై సమీక్ష నిర్వహించారు. తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించే లక్ష్యంతో ఓటర్ల స్కూటీని చేయాలని తెలిపారు. ఈఆర్వోలు బిఎల్ఓ లతో సమావేశాలు ఏర్పాటు చేసి ఓటర్ల జాబితా తయారీలో దిశా నిర్దేశం చేయాలన్నారు.18 సంవత్సరాల దాటిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఓటర్ నమోదు కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులను కూడా భాగస్వాములు చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో 20 మండలాలు ఉండగా గణపవరం మండలం ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఉందని తెలిపారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాలు, ఒక పార్లమెంటరీ నియోజకవర్గ ఉందని, 2024 నాటికి జిల్లా అంచనా జనాభా సుమారు 20,25,599 మంది ఉన్నారని తెలిపారు. వీరిలో పురుషులు 10,12,143 మంది ఉండగా, స్త్రీలు 10,13,456 ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 14,71,189 మంది ఓటర్లు ఉన్నారని వీరిలో పురుషులు 7,20,781 మంది, స్త్రీలు 7,50,320 మంది, ఇతరులు 79 మంది నమోదు అయినట్లు తెలిపారు. సర్వీస్ ఓటర్లు 88 మంది ఉన్నారని తెలిపారు. జెండర్ రేషియో 1041, ఎలక్టర్స్ పాపులేషన్ రేషియో 726 గా ఉందన్నారు. జిల్లాలోనీ 929 ప్రాంతాల్లో మొత్తం 1,461 పోలీస్ స్టేషన్లో ఉన్నాయని, ఏడు మంది ఈఆర్వోలు, 44 మంది ఏఈఆర్వోలు ఉన్నారని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, ఈఆర్వోలు నరసాపురం ఆర్డీవో దాసిరాజు, భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, బిజెపి ప్రతినిధి కోమటి రవికుమార్, టిడిపి ప్రతినిధి , సిపిఎం ప్రతినిధి బి.బలరాం, బీఎస్పీ ప్రతినిధి మురాల రత్నరాజు, ఏఈఆర్వోలు జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# కుడా చైర్మన్ గా తుమ్మల రామస్వామి



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 9 :** కాకినాడ అర్బన్ డవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ గా తుమ్మల రామస్వామి (బాబు) నియమితులయ్యారు. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల మధ్య సమన్వయం కుదిరేలా కూటమి ప్రభుత్వం తాజాగా 59 మందికి నామినేటెడ్ పదవులు కేటాయిస్తూ రెండవ జాబితా విడుదల చేసింది. మొత్తం 59 మందితో విడుదల చేసిన జాబితాలో జనసేనకు తొమ్మిది, బీజేపీకి రెండు, మిగతా 47 పోస్టులు టీడీపీకి చెందిన అభ్యర్థులకు దక్కాయి. దీనిలో భాగంగా పెద్దాపురం మండలం పులిమేరు గ్రామానికి చెందిన తుమ్మల రామస్వామికి కుడా చైర్మన్ పదవి వరించింది. ఈయన ప్రస్తుతం జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు ఆయనను అభినందించారు.

# గత టిడిపి చేపట్టిన అభివృద్ధి పనులపై వైసీపీ ప్రభుత్వం విధ్వంసం: రాష్ట్ర మంత్రి నిమ్మల

## 70 శాతం పూర్తై నిలిచిపోయిన పనులను పరిశీలించిన మంత్రి





**పోడూరు (పాలకొల్లు) పెన్ పవర్, నవంబర్ -9:**
టిడిపి ప్రభుత్వ పాలనలో అమరావతి రాజధాని, పోలవరం వంటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వహించి విద్వాంసానికి గురి చేసిందని,అటువంటి విధ్వంసం పాలకొల్లులోనూ కనిపిస్తుందని రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన పాలకొల్లులో పార్టీ శ్రేణులు, అధికారులతో కలిసి ద్విచక్ర వాహనంపై గత టిడిపి ప్రభుత్వంలో 70 శాతం పూర్తి చేసిన ఎన్టీఆర్ బొండాడ వెంకటరాజు గుప్త మున్సిపల్ కళాక్షేత్రం, నారా చంద్రబాబునాయుడు ఉద్యానవనం, అబ్దుల్ కలాం హెల్త్ పార్క్, గౌడ శెట్టిబలిజ కళ్యాణ మండపం, షాదీ ఖానా, హిందూ స్మశాన వాటిక తదితర అభివృద్ధి పనులను శనివారం పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులను గత వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఆహ్లాదకరంగా, సుందరవణంగా పూర్తి చేసిన హిందూ స్మశాన వాటికను సైతం నిర్లక్ష్యం చూపిందన్నారు. నిలిచిన పనులను వంద శాతం పూర్తి ఏసి ప్రజలకు అందించాలనే ఉద్దేశంతోనే వారానికి ఒకసారి పనుల పురోగతిని పరిశీలిస్తున్నానని స్పష్టం చేశారు.గత వైసిపి ప్రభుత్వం చేసిన పాపం వలన ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా ఈ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి రామానాయుడు తెలిపారు.

ఆప్యాయ పలకరింపు.. ఫిర్యాదుల స్వీకరణ..పనుల పరిశీలనలో భాగంగా ముందుకు సాగుతున్న మంత్రికి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో స్వాగతం పలకగా ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ.. సమస్యలను ఆలకించి ఫిర్యాదును స్వీకరించారు. మంత్రి రామానాయుడు సమస్యల పరిష్కారానికి మరి కొన్నింటికి సంబంధిత శాఖ అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఆరోగ్య సమస్యలపై వచ్చిన వారికి నేనున్నానంటూ భరోసా ఇస్తూ అవసరమైన విధంగా ఆదేశాలు ఇచ్చారు..

# జరగరానిది జరిగితే బాధ్యులు ఎవరు?



**కూనవరం,పెన్ పవర్, నవంబర్ 9.**మూడు చక్రాల ఆటోలో నలుగురు,నాలుగు చక్రాల టాటా మ్యాజిక్ లో ఏడుగురు మించి ఎక్కించుకొని రహదారిపై ప్రయాణం చేయడం నిషిద్ధం. అటువంటి ఆటో,టాటా మ్యాజిక్ వాహనాలలో 20 నుంచి 30 మందిని ఎక్కించుకొని వాహనాలు నడుపుతున్న సందర్భంలో జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే బాధ్యులు ఎవరు? గతంలో ఈ విధంగా ఎక్కించుకొని ప్రయాణం చేస్తున్న ఆటోలు తిరగబడి మృతి చెందిన సంఘటనలు అనేకం ఉన్నాయి.సంబంధిత అధికారులకు తెలిసిన,చూసి చూడనట్లుగా ఉన్నందున ఆటో,టాటా మ్యాజిక్ వాహనాలలో వారి ఇష్టం వచ్చినట్లుగా వారు టాప్ పైన, వెనకాల,ఎక్కించుకొని నడుపుతున్నారు.స్థాయిని మించి ఎక్కించుకున్నదే కాక, అధిక వేగంతో నడుపుతున్నారు.వేగంగా వెళుతున్న సమయంలో అనుకోకుండా ఎదురుగా మూగ జీవులు అడ్డువస్తే పరిస్థితి ఏమిటి?సంబంధిత అధికారులు ఎప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా!



**కాకినాడ రూరల్ ,పెన్ పవర్, నవంబర్ 9:** ఎమ్మెల్యే సహకారంతో తిమ్మాపురం గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఇంచార్జి కార్యదర్శి పబ్బినీడి శ్రీనివాస్ అన్నారు.శనివారం స్థానిక తిమ్మాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి పబ్బినిడి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా కరప మండల పరిధిలోని వేలంగి పంచాయతీ కార్యదర్శి గా రెండేళ్ల పాటు విధులు నిర్వహించి, ఇటీవల కాకినాడ రూరల్ సర్పవరం గ్రామపంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే దీంతో పాటు తిమ్మాపురం ఇన్ చార్జి బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు.ఇటీవల తిమ్మాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి సాదానాల నాగఫణి బాబు వ్యక్తిగత అవసరాల రీత్యా సెలవు పెట్టడంతో ఎండిఓ వారి ఆదేశాలు మేరకు,తిమ్మాపురం గ్రామపంచాయతీకి ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలోని ప్రజలకు ప్రధానంగా త్రాగునీరు, వీధిలైట్లు, పారిశుద్ధ్య సమస్య లేకుండా చేయడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే పంతం సూచనలతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామ ప్రజలకు అందేటట్లు చూస్తానని ఆయన పేర్కొన్నారు.

# జాతీయ న్యాయ సేవా దినోత్సవ ర్యాలీ




**ముమ్మిడివరం పెన్ పవర్ నవంబర్ 9:**స్థానిక మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీ మహమ్మద్ రహంతుల్లా ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవా దినోత్సవం జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్థానిక కోర్టు ప్రాంగణంలో సివిల్ జడ్జి అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు మరియు ఆదేశ సూత్రాలపై అవగాహన కల్పిస్తూ అధికరణ 39(ఎ) ప్రకారం బడుగు, బలహీనవర్గాలకు చెందిన ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించుటకు ప్రతి కోర్టు లోను న్యాయ సహాయ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన పేదలు, మానవ అక్రమ రవాణా బాధితులు, స్త్రీలు, పిల్లలు, మతిస్థిమితం లేని వారు, పారిశ్రామిక విపత్తుల్లో చిక్కుకున్నవారు, పారిశ్రామిక కార్మికులు ఈ ఉచిత న్యాయ సహాయం పొందుటకు అర్హులు. ఈ న్యాయ సహాయం పొందిన వారికి జడ్జిమెంట్ నకళ్ళు ఉచితంగా అందిస్తారని తెలిపారు. అనంతరం జాతీయ న్యాయ సేవా దినోత్సవం యొక్క విశిష్టతను వివరిస్తూ కోర్టు ప్రాంగణం నుండి ముమ్మిడివరం బల్ల గేటు సెంటర్ వరుకూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు, దాసరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ సెక్రెటరీ ఆర్ ముణేశ్వరరావు,ఏ.జి.పి తిరుకోటి శాంతి సుధ ,దోనుపాటి ఆంజనేయులు, గ్రంధి రామారావు , కె ఆర్ కె రాజు, పి.సుధీర్,కె.ఎల్. వి.ప్రసాద్ రావు, ఆర్ వి ఎస్ శాస్త్రి,ఆలీ హసన్,ముదే వెంకట్రావు,మట్టపర్తి వెంకటేశ్వరరావు, పలువురు న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది పోలీసు వారు తదితరులు పాల్గొన్నారు

# డ్రై డే పాటిద్దాం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 9:**ఫ్రైడే ను ఫ్రైడే గా పాటించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మణరావు అన్నారు.
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. దోమల ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, బోధకాలు వంటి వ్యాధులను అరికట్టవచ్చు అన్నారు. దోమలు వృద్ధి చెందకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రతి శు క్రవారం డ్రైడే నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆరోగ్య కార్యదర్శి రాజేశ్వరి ఆశా వర్కర్ లక్ష్మి సుజాత, పాల్గొన్నారు

# వడ్డి దాతృత్వం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 9:**అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు వైఎస్ఆర్ సీపీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు వడ్డీ రఘురాం సాయం అందించారు. తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలులో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు ఆయన పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అంతేకాకుండా బాధితులు ఇల్లు కట్టుకున్నప్పుడు అవసరమయ్యే రేకులకు కూడా తాను సాయం అందిస్తానని వడ్డీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, ఎంపీటీసీ సుబ్బారావు, నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహిని కేశవ స్వామి గోపాల స్వాముల శ్రావణ నక్షత్రం మాస కళ్యాణం

స్వామి వారి మాస కల్యాణంలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 9:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న అతి పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి గోపాలస్వామి ఆలయం ఈ ఆలయానికి రాష్ట్ర నలదిక్కుల నుండి వేలాది గా భక్తుల తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. శనివారం స్వామివారి ఆలయ సన్నిధిలో శ్రావణ నక్షత్రం మాస కళ్యాణం అత్యంత వైభవంగా ఆలయ అర్చకులు నిర్వహించారు . స్వామివారి కల్యాణ మహోత్సవంలో అత్యధిక సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు పాల్గొని స్వామి వారి కళ్యాణ మహోత్సవం కనులారా తిలకించారు.అనంతరం కార్య నిర్వహణ అధికారి బి.వెంకటరమణమూర్తి మాట్లాడుతూ వివాహం, సంతానం, విద్య,ఉద్యోగం,బదిలీ,పదోన్నతి, ఆరోగ్యం వ్యాపారం, కోరికలు నెరవేరాలంటే తదుపరి స్వామివారి మాస కల్యాణ మహోత్సవంలో పాల్గొని భక్తులు డిసెంబర్ ఆరవ తేదీన జరిగే కళ్యాణ మహోత్సవంలో నేరుగా గాని ఆన్లైన్ ద్వారా500 రూ, రుసుము చెల్లించి స్వామివారి కల్యాణ మహోత్సవం పాల్గొనవచ్చు సంప్రదించవలసిన నంబర్లు 917732068009,919182536213, ప్రసాదం పోస్ట్ ద్వారా పంపించడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలిపారు.

# కార్తిక మాసం లో అమోఘమైన రోజు కోటి సోమవారం





**గొల్లప్రోలు నవంబర్ 9 పెన్ పవర్ :**
కార్తిక మాసం లో అమోఘమైన రోజు కోటి సోమవారమని ఆలయ అర్చకులు పేర్కొన్నారు
గొల్లప్రోలు మండలం, దుర్గాడ గ్రామంలో వేంచేసిన శ్రీ పంచాయతన సమేత శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయ సన్నిధిలో ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు.. సోదరులు.. శ్రవణం నక్షత్రంతో కూడుకున్న శనివారం కార్తీక మాసంలో రావడంతో కోటి సోమవారం పూజా కార్యక్రమాలు చేశారు. స్వామివారికి 27 ద్రవ్యాలతో నమకం, చమకం, రుద్ర పారాయణ, దశ శాంతులు, సామ్రాజ్య పట్టాభిషేకం.. వేదమంత్రాలతో అభిషేకాలు నిర్వహించారు.స్వామివారిని గోవింద నామాలతో, వివిధ రకాల పుష్పాలతో, తులసి దళాలతో అలంకరణ చేసి నీరాజన మంత్ర పుష్పములు సమర్పించారు.ఆలయ సేవా సభ్యులు తగు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జై కిసాన్ సుఖీభవ అంటూ కొనసాగుతున్న డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం

సాయి ప్రియ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాస్



**గొల్లప్రోలు నవంబర్ 9 పెన్ పవర్ న్యూస్ :** జై కిసాన్ సుఖీభవ అంటూ కొనసాగుతున్న డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రమని సాయి ప్రియా సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల గంగాభవాని శ్రీనివాస్ పేర్కొన్నారు.119 వారాలు గా దూడల సంతకు వస్తున్న అమ్మకం కొనుగోలు దారులకు ఆకలి తీర్చుతున్న జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి మరియు సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల గంగాభవాని శ్రీనివాస్ అన్నసదుపాయ కేంద్రం శనివారం కూడా యథాతథంగా కొనసాగింది. పిఠాపురం దూడలసంత లో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో అన్న ప్రసాదం 730 మంది స్వీకరించారు.డొక్కాసీతమ్మ అన్న సదుపాయ కేంద్రం ఏర్పాటు చేసి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తి కి దగ్గరయ్యారు.కందుల దుర్గేశ్ చేతులు మీదుగా ఏర్పాటయిన ఈ అన్నసదుపాయ కేంద్రం పలువురు ప్రసంసలు పొందుతుంది.నిత్యం ప్రతీ వారం వందలాది మంది అన్నప్రసాదం స్వీకరిస్తు జ్యోతుల గంగాభవాని శ్రీనివాస్ లను దేవుడు చల్లగా చూడాలని ఆశీర్వదించారు.అలాగే ఆయా హాస్పిటల్ కు వచ్చేఔట్ పేషెంట్లకు అన్నసదుపాయం కల్పిస్తున్నట్లు జ్యోతుల గంగాభవాని శ్రీనివాస్ వ్యక్తిగత కార్యదర్శి మేకల కృష్ణ పాత్రికేయులకు వివరించారు.ఈ కార్యక్రమంలో జ్యోతుల సీతారాం బాబు,నక్కామణికం, బొత్స శ్రీకాంత్,ఎద్దు రాజు,నాని, గణేష్,విప్పర్తి శ్రీను, అల్లం కిషోర్ పలువురు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దేవీపట్నం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీఐ...



**దేవీపట్నం,పెన్ పవర్,నవంబర్9:**దేవీపట్నం మండలంలోని పోలీస్ స్టేషన్ ను రంపచోడవరం సీఐ రవికుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా స్టేషన్లో కేసులకు సంబంధించిన ఫైల్స్, రికార్డులను, పోలీస్ సిబ్బంది పనితీరు పరిశీలించారు.అనంతరం సీఐ మాట్లాడుతూ.... స్టేషన్ లో ఉన్న ఎస్సై షరీఫ్,సిబ్బందితో శాంతి భద్రత విషయంలో చర్చించి,తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంవల్ల బైండోవర్ కేసులపై ఆరా తీసి తీసుకోవలసిన,చర్యలు, జాగ్రత్తలు,వివరించారు.దేవీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో నాటు సారు తయారీ,బెల్టు షాపులు నిర్వహిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మండలంలో ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.దేవీపట్నం పోలీస్ స్టేషన్ లో ఎస్సై షరీఫ్,సిబ్బంది పనితీరు పట్ల సీఐ రవికుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్

**చింతూరు, పెన్ పవర్, నవంబర్ 9:**ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఏ టి ఎం ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానికి ఎంపీపీస్ చింతూరు పాఠశాలనందు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు చింతూరు నుండలంలోని ఆదివాసీ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొనడం జరిగింది. ఆదివాస్ టీచర్స్ అసోసియేషన్ పతాకాన్ని ఏ టి ఎం జిల్లా అధ్యక్షులు శ్యామల సుబ్బయ్య, గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల ఏ టి ఎం బాధ్యులు పులి కన్నయ్య, ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్యామల సుబ్బయ్య మాట్లాడుతూ ఆదివాసీ ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం ఆవిర్భవించిన ఏ టి ఎం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిసారు. ఈ కార్యక్రమంలో రవి, బాబురావు, భద్రయ్య, వెంకన్న బాబు, మధు, రామకృష్ణ, శేఖర్, శ్రీను, కన్నమ్మ, లక్షణ, సీత, మీనా, ప్రియాంక, సీత తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన తప్పనిసరి





**- సీనియర్ సివిల్ జడ్జి ఎం బాబు**

**గొల్లప్రోలు / పిఠాపురం నవంబర్ 9 పెన్ పవర్ :**నేటి సమాజంలో ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన తప్పనిసరిగా చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎం బాబు అన్నారు. పితాపురం మండలం కుమారపురం గ్రామం దళిత వాడలో శనివారం నిర్వహించిన న్యాయ సేవ దినోత్సవం లో భాగంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. న్యాయపరమైన చట్టాలపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లా రాంబాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగ రాజారావు, ఉప సర్పంచ్ బి వీర్రాజు, మాజీ సర్పంచ్ ఎం జగ్గారావు, న్యాయవాదులు బి ఏ కే బాబు, బి ఏసురత్నం, వై శ్రీనివాస్, కే నూకరాజు, పి గంగాభవాని, వి భార్గవి ,రూరల్ ఎస్సై గుణశేఖర్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలు లో ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్



**గొల్లప్రోలు నవంబర్ 9 పెన్ పవర్ :** తల్లి ప్రసవించుచూ మరణించకూడదు,ఏ బిడ్డ మరణించకూడదు అని నినాదాలు చేస్తూ గొల్లప్రోలు పి హెచ్ సి లో ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ పలువురు గర్భిణి స్త్రీలకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించారు.గర్భిణి స్త్రీలకు సలహాలు సూచనలు ఇవ్వడమే కాకుండా ల్యాబ్ నందు ఉచిత రక్తపరిక్షలు నిర్వహించారు.తల్లి ఆరోగ్యం, రక్తహీనత పౌష్టికాహారం ఐరన్ బిళ్ళలు,కాలిష్యం బిళ్ళలు, అంగన్వాడీ కేంద్రాలు లో ఇచ్చే పౌష్టికాహారం తదితర అంశాలు వివరించారు.అలాగే ప్రసవం అయ్యే వరకు గర్భిణీ స్త్రీలకు అన్ని విదాల అందుబాటులో ఉంటామని డాక్టర్ సుబ్బారావు తెలిపారు

## మందపల్లి మందేశ్వర స్వామికి ఘనంగా తైలాభిషేకములు





**కొత్తపేట, పెన్ పవర్ ,నవంబరు9:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి దేవస్థానం నందు శనివారం శనేశ్వర స్వామికి తైలాభిషేకములు ఘనంగా జరిగినవి.పలుప్రాంతాలనుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి తైలాభిషేకములు,ముఖ మండపంలో ఏక రుద్ర తైలాభిషేకములులోపాల్గొన్నారు,భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్నారు. తైలాభిషేకములు

అనంతరం భక్తులు దేవస్థానం వారు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాధంస్వీకరించారు.ఈనేపధ్యంలో ఆలయానికి తైలాభిషేకములుద్వారా 1లక్షా63వేల495 రూపాయలు,అన్న ప్రసాదం విరాళాలుగా 30వేల697రూపాయలు మొత్తం వెరసి

1లక్షా94వేల192రూపాయలు ఆదాయం వచ్చిందని

కార్యనిర్వహణాధికారి సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర రావు తెలిపారు.

## టిఎల్ పురం మృతుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ప్రకటించిన ఎమ్మెల్యే సత్య ప్రభ.

- కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 9:** అడ్డతీగల మండలం తిమ్మాపురం వద్ద శుక్రవారం ఏలేరు వాగులో జరిగిన దుర్ఘటనలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ శనివారం ఎక్స్గ్రేషియా ప్రకటించారు. ఏలేరు నదీ ప్రవాహ ఒడ్డున ఏర్పడిన ఇసుక తీస్తూ కాలువలో పడి మృతి చెందిన ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు.బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం జరిగిన దుర్ఘటన అత్యంత దురదృష్టకరమని అన్నారు.ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురూ,సహాయం చేయటానికి వెళ్లిన మరో గిరిజన సోదరుడు మృతి చెందటం చాలా బాధాకరం అన్నారు.ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.ఇంటి నిర్మాణం కోసం అవసరం అయిన ఇసుక తెచ్చుకోవడం కోసం వెళ్లిన ఓ కుటుంబం ఇలా ప్రాణాలు కోల్పోవడంతో మనస్సు చలించిపోయింది అన్నారు.మృతులు ఒక్కొక్కరికీ అయిదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని అన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు అధికారులు పర్యవేక్షణ చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహామూర్తి , నగర పంచాయతీ కౌన్సిలర్ అలమండ చలమయ్య, బూర్లు సత్తిబాబు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తుల కోరిక మేరకు తీర్థ యాత్రలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు

- అసిస్టెంట్ మేనేజర్ అప్పారావు

**గంగవరం/గోకవరం,పెన్ పవర్, నవంబర్ 9:**కార్తిక మాసం పురస్కరించుకొని భక్తుల కోరిక మేరకు తీర్థయాత్రలకు గోకవరం ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు గోకవరం ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ ఏ అప్పారావు అన్నారు. శనివారం సాయంత్రం ఉత్తరాంధ్ర స్పెషల్ బస్ సర్వీసును ఆయన లాంఛనముగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వీస్ లో అన్నవరం, శ్రీముఖలింగం, శ్రీకూర్మం, అరసవెల్లి, రామనారాయణం, సింహాచలం క్షేత్రాలు దర్శించుకోవడం జరుగుతుందన్నారు. అలాగే కోనసీమ, పంచారామాలు, శ్రీశైలం, భద్రాచలం, తెలంగాణ పంచారామాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టి ఐ3 ప్రసాద్ ,రాజు, మార్కెటింగ్ మార్కెటింగ్ ప్రతినిధి ఎంఎంఎస్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తులతో పోటెత్తిన వాడపల్లి వెంకన్న క్షేత్రం





- కార్తీక మాసం రెండవ శనివారం14 గం అయిన ఆలయం లో తగ్గని భక్తుల రద్దీ

**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 9:** కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రంలో అలివేలుమంగా పద్మావతి సమేత చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామి కొలువైయున్న స్వయంభు క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండి వేలాది గా భక్తులు తరలివచ్చి స్వామి వారి దర్శించుకుంటున్నారు. కార్తీక మాసం రెండవ శనివారం కావడంతో వేకువజామునుండే భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఆలయ సన్నిధిలో స్వామి వారి మేలుకొని సేవ ఐశ్వర్య లక్ష్మి హెూమం అలంకరణోత్సవం సుప్రభాత సేవ అర్చకులు గమనియమైన శ్లోకంతో ఎంతో చక్కగా నిర్వహించారు. ఏడువారాల నోము నోచుకునే భక్తులు తెల్లవారుజామునే గౌతమి గోదావరి నదిలో తల స్నాలను ఆచరించి స్వామివారికి తలనీలాలు సమర్పించి సాంప్రదమైన దుస్తులతో స్వామి వారి దర్శనానికి ఆలయ మాడవీధుల్లో ఏడు ప్రదక్షిణాలు నిర్వహిస్తూ గోవిందా, గోవిందా, గోవిందా, గోవింద నామస్వారాలతో ఆలయమంతా మారుమోగాయి. అనంతరం స్వామివారి దర్శనానికి క్యూలైన్లో వేచి ఉండి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన అన్నదాన ప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి కార్తీక మాసం



శనివారం కావడంతో అత్యధిక సంఖ్యలో భక్తులు రావడంతో వేద ఆశీర్వచనం 1,116 రూ, విశిష్ట దర్శనం 200 రూపాయలు అనుమతించు భక్తులు లఘు దర్శనం ద్వారా పంపించడం జరుగుతుందని ఆలయ అదికారులు తెలిపారు.శనివారం స్వామివారికి దర్శనానికి వచ్చిన భక్తులు వివిధ రూపాలలో స్వామివారికి వచ్చిన ఆదాయం 45,68,164 రూ, వచ్చినట్లు ఉప కమిషనర్ ఎం.ఎస్ చక్రధర్ రావు తెలిపారు.

## టిడిపి తన వైఖరిని మార్చుకోవాలి



**మాజీ మంత్రి కురసాల కన్నబాబు**

**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 9 :**తెలుగుదేశం పార్టీ తన వైఖరిని మార్చుకోవాలని మాజీ మంత్రి, కాకినాడ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురసాల కన్నబాబు హితవు పలికారు.సోషల్ మీడియాలో తమ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై తెలుగుదేశం పార్టీ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారంటూ జిల్లా అడిషనల్ ఎస్పీకి శనివారం కన్నబాబు ఫిర్యాదు చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ టిడిపి కక్ష సాధింపు ధోరణిని మానుకొని ప్రజా సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో నగర వైసీపీ అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న,కుడా మాజీ చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి,వైసీపీ సీనియర్ నాయకులు ఆర్.వెంకటేశ్వర రావు,సుంకర విద్యాసాగర్,నేమం చిన్న,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ (ఏటిఏ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కూనవరం,పెన్ పవర్, నవంబర్ 9.**ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని జగ్గవరం క్రాస్ రోడ్డు నందు ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు సరియం అనిల్ కుమార్ జెండా ఆవిష్కరించారు.13 వ సంవత్సరం లోకి ఏ టి ఏ అడుగుపెడుతున్న సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏటిఏ టీచర్స్ యూనియన్ గా ఏర్పడిన నాటి నుండి ఆదివాసి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల కు అనేక సేవలు చేసిందని తెలిపారు.ఆదివాసి చట్టాలను,జీఓ లను వెలికితీసి ఆదివాసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేసేలా మరియు ఏజెన్సీలో పదోన్నతులు అందేలా కృషి చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఏటీఏ అధ్యక్షులు చిచ్చడి జితేంద్ర, ప్రధానోపాధ్యాయులు చిచ్చడి అప్పారావు,ఆదివాసి మెడికల్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు,ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు చిచ్చడి చంద్రరావు,కుంజా జితేంద్ర,ఉర్మ బాలాజీ,

పాయల భవాని,మల్లం రామ తులసి,నరకం సుజాత,మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యాహక్కుచట్టాన్ని రక్షించండి.కొమ్ముసత్తిబాబు



**రాజమహేంద్రవరం రూరల్, పెన్ పవర్, నవంబర్9:** విద్య హక్కు చట్టం 2009 ఆర్. టి.ఈ 12(1)సి నియామకం ప్రకారం ఆన్లైన్ ద్వారా ఉచిత ప్రవేశాలు పొందిన విద్యార్థులుకు కార్పొరేట్ మరియు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం వారు ఉచితం గా విద్య ను అందించాలని ఫెస్పా అసోసియేషన్ ప్రెసిడెంట్ కొమ్ము సత్తిబాబు ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు మరియు విద్యార్థులతల్లితండ్రులు కలసి రాజమహేంద్రవరం అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కు విన్నతి పత్రం అందజేసి,గతప్రభుత్వం మూడుసంవత్సరాలుగా విద్య హక్కుచట్టంవిధివిధానాలును ప్రక్కదొవాపట్టించి, అమ్మ ఒడి పధకం ద్వారాతల్లులఖాతా నుండి అర్బన్ వారు 8000రూ . రూరల్ వారు 6500రూ. ఏజెన్సీ ప్రాంతం వారు 5500రు. ఫిజులు చెల్లించే విధంగా జి. ఓ 24 ను ప్రవేశపెట్టారని,ప్రైవేట్ మరియు కార్పొరేట్ స్కూల్స్ వారికిఎటు వంటి కచ్చితమయిన మార్గదర్శకాలు తెలుపకుండా, విద్యహక్కుచట్టాన్ని నీరుకార్చేల చేసారని తెలిపారు. నూతన ప్రభుత్వం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జి. ఓ 24 ను విద్యహక్కుచట్టంకువ్యతిరేకంగాఉండటం తో హైకోర్టు కొట్టేసిందని,ఇదే అదునుగాచూసుకొని కార్పొరేట్ మరియు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు విద్యార్థులతల్లి తండ్రులు పై అధిక ఫిజులు చెల్లించాలని వారి పై భారం మోపు తున్నాయని, కొన్ని స్కూల్స్ వారు పరీక్షలు కుడా రాయకుండా మధ్యలో ఆపి వేసున్నారని, ఉచితసీట్లు పొందిన విద్యార్థులు తల్లితండ్రులు మేము రోజువారీ కూలీ చేసుకొనే వాళ్ళమని, ఒక్కసారి గా అధిక ఫిజులు చెల్లించమని స్కూల్ యాజమాన్యం వారు ఒత్తిడి తీసుకోని రావడం వలన ఏమీ చెయ్యాలో దిక్కు తోచక పిల్లలు భవిష్యత్ ఏమీఅవుతుందో అని మానసిక ఆందోళన కుగురిఅవుతున్నామని, ఈ విషయం ను విద్యాశాఖ మాత్యులు లోకేష్ బాబుకు మీ ద్వారా తెలియ చేసి విద్యార్థుల భవిష్యత్ కు పూర్తి సహాయ, సహకారాలు అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కోరిమిల్లిఅంబేద్కర్, బాబ్జి, సుధీర్,శ్రీనివాస్,నగేష్, దేవి, కరీముల్లా,శంకర్, రవికుమార్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గున్నారు....

## జగ్గంపేట బాలికల వసతి గృహాన్ని సందర్శించిన సీఐ



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 9:** జగ్గంపేట మండలం రామవరం గ్రామ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని శనివారం జగ్గంపేట సీఐ వైఆర్కె శ్రీనివాస్ సందర్శించారు. హాస్టల్ లో భద్రత, జాగ్రత్త చర్యలు పరిశీలించారు. హాస్టల్ నుంచి పాఠశాలకు వెళ్లి వచ్చే సమయాల్లో అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు కలిగితే తనకు వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. మహిళా పోలీస్ రక్షకు ఎప్పుడూ కూడా అందుబాటులో ఉంటుందన్నారు. ఆయన వెంట హాస్టల్ వార్డెన్ పి.రోజా ఉన్నారు.

# అక్నూ కాకినాడలో ఓరియంటేషన్ డే కార్యక్రమం


**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 9 :**ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ నందు డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ వారు నిర్వహిస్తున్న ఓరియంటేషన్ డే లో భాగంగా క్యాంపస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం కమల కుమారి ఈ యొక్క సంస్థకు సంబంధించిన పూర్వపు విద్యార్థుల వారు పడిన ఆర్థిక కష్టాలను కష్టపడి చదివి, క్రమశిక్షణతో వారు తమ కుటుంబానికి అందించిన విజయ గాథలను తెలియపరచి విద్యార్థులకు వారిని స్ఫూర్తి గా తీసుకోవాలి అని తెలిపారు. యూనివర్సిటీ యూత్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ ఎన్. ఉదయ భాస్కర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా యువత ఉన్నత విద్యను అభ్యసించే సమయంలో వివిధ అవకాశాలు మనం ఎంచుకున్న రంగంలో ఉన్న మెలకువలను ఏ విధంగా సాధించాలి నైపుణ్యాల అభివృద్ధి సమయపాలన క్రమశిక్షణ ఏ విధంగా చేయాలి అనే అంశాలపై చర్చించారు. యూనివర్సిటీ ఉమెన్స్ సెల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ పి ఉమామహేశ్వరిదేవి విద్యార్థులతో చర్చిస్తూ ప్రస్తుతం మహిళల మీద జరుగుతున్న వివిధ లైంగిక సామాజిక మానసిక దాడులు ఒక లఘు చిత్రం ద్వారా తెలియపరచి ప్రస్తుతం ఉన్న ఈ కాలంలో సాంకేతికత పరిజ్ఞానాన్ని ఉపయోగించి వివిధ మహిళా రక్షక యాప్ల ద్వారా, వివిధ వెబ్సైట్ల ద్వారా వాటిని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవచ్చో వివరించారు. పిదప యూనివర్సిటీ క్యాంపస్ నకు సంబంధించిన విభాగాధిపతులు




డాక్టర్ ఎం పోచయ్య, డాక్టర్ డి అజయ్ రతన్, డాక్టర్ జోసెఫ్ స్టీఫెన్, ఎన్ఎస్ఎస్ గూర్చి డాక్టర్ హరిబాబు విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యా అవకాశాల గురించి, ఉద్యోగ అవకాశాలు గురించి, భాష మీద పట్టు ఏ విధంగా సంపాదించాలి, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కు క్యాంపస్ లో విద్యను అభ్యసిస్తూ పీజీ దశలోనే ఏ విధంగా ప్రిపేర్ అవ్వాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు.

# షరీఫ్ కు పదవిపట్ల జిలానీ హర్షం.

**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 9 :** కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు తెలుగుదేశం పార్టీలో తప్ప మరే పార్టీలో ఉండదని ఇందుకు తార్కాణం శాసనమండలి మాజీ చైర్మన్,అజాతశత్రువు టిడిపి సీనియర్ నాయకులు అయిన మహమ్మద్ అహ్మద్ షరీఫ్ కు క్యాబినెట్ ర్యాంకు కేటాయిస్తూ మైనారిటీ వ్యవహారాల సలహా దారునిగా ప్రభుత్వం నియమించడమే అని తెలుగుదేశం నాయకులు, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ జహిరుద్దీన్ జిలాని అన్నారు. గతంలో ఎన్నో పదవులు నిర్వహించి ఆ పదవులకు వన్నెతెచ్చిన నిజాయితీ గల నిస్వార్థ పరుడిన నాయకుడు షరీఫ్ అని అన్నారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి సీఎం చంద్రబాబు అడుగుజాడలలో నదాసీబీన నిబద్ధత క్రమశిక్షణ కలిగిన నాయకులు షరీఫ్ అని ఆయన కొనియాడారు.కరిముల్లా, కస్మూర్ ,మౌలానా తదితరులు ఆయన వెంట ఉన్నారు.



# జిజిహెచ్ కాకినాడలో మోకాలి మార్పిడి విధానం పై అవగాహన సదస్సు



**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 9 :**కాకినాడ ప్రభుత్వ సామాన్య హాస్పిటల్ నందు శనివారం మోకాలి మార్పిడి విధానం మీద ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు జిజిహెచ్ సూపరింటెండెంట్ లావణ్య కుమారి సూచనల మేరకు ఆర్థోపెడిక్ ప్రొఫెసర్, విభాగాధిపతి డాక్టర్ ఎం.పి.ఆర్ విటల్ ఆధ్వర్యంలో ఆర్థోపెడిక్ 24 గంటల ఆపరేషన్ థియేటర్లో డాక్టర్ బుసిరెడ్డి నరేంద్ర రెడ్డి (గుంటూరు) వారు మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సను ప్రత్యక్ష ప్రసారం ద్వారా విజయవంతంగా నిర్వహించారు. అనంతరం మోకాలిలో వయస్సు రీత్యా వచ్చే అరుగుదలలు ఆస్టియో ఆర్థరైటిస్ కి సంబంధించిన కారణాలు నివారించే మార్గాలు చికిత్సలో వచ్చిన నూతన ఒరవడులు వంటి అంశాలపై ఆర్థోపెడిక్ డిపార్ట్మెంట్ నందు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఆర్థోపెడిక్ విభాగపు విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎం.పి.ఆర్ విట్టల్ తో పాటు డాక్టర్ బుసిరెడ్డి నరేంద్ర రెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ పార్థసారథి ,ప్రొఫెసర్ డాక్టర్ జి ఎస్ ముఖర్జీ, ప్రొఫెసర్ డాక్టర్ వై నాగేశ్వరరావు, ప్రొఫెసర్ డాక్టర్ బి.ఎస్ ఎస్ వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ డాక్టర్ పి అనిల్ బాబు,డాక్టర్ ఆదిత్య కృష్ణ ,డాక్టర్ దక్షిణామూర్తి అసిస్టెంట్ ప్రొఫెసర్లు పోస్ట్ గ్రాడ్యుయేట్ (పి.జి.)డాక్టర్లు పాల్గొనడం జరిగింది. అనంతరం బోన్ మోడల్స్ మీద మోకాలి మార్పిడి చేసే విధానాన్ని మెరిల్ కంపెనీ వారి సహకారంతో సమగ్రంగా వివరించడం జరిగింది.

# పేదలకు అన్నదానం.




**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 9 :**అన్న ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీలో 905వ రోజు పేదలకు అన్నదానం జరిగింది. విశాఖ జిల్లా తూర్పు నియోజకవర్గం ఫౌండేషన్ అధ్యక్షులుగా జి. శ్రీనివాసరావు ఎంపికైన సందర్భంగా పేదలకు అన్నదానం చేసినట్లు ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు తెలిపారు. తూర్పు నియోజకవర్గంలో ఫౌండేషన్ ద్వారా శ్రీనివాసరావు ఎన్నో కార్యక్రమాలు చేస్తూ తెలుగుదేశం పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారన్నారు.భోజనవసతి కల్పించడంలో అండగా ఉంటున్న టిడిపి నాయకులు, ఫౌండేషన్ కుటుంబ సభ్యులు, మహిళా నాయకులు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్, నగర ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కర్రి వీరబాబు, మండపాక వీర వెంకట సత్యనారాయణ, సురేష్ రమేష్ పౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాకినాడ కేంద్రంగా పీపుల్స్ వరల్డ్ కమీషన్ నిర్వహణ



**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 9 :** కాకినాడ కేంద్రంగా పీపుల్స్ వరల్డ్ కమీషన్ ఆన్ డ్రాఫ్ట్ అండ్ ఫ్లడ్ పనిచేసే విధంగా భవిష్యత్ కార్యాచరణ జరుగుతుందని సంస్థ జాతీయ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం కిరణ్ కంటి ఆసుపత్రి మీటింగ్ హాలులో సంస్థ ముఖ్య సలహాదారు డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ అధ్యక్షతన కాకినాడ జిల్లా చార్టర్ సమావేశాన్ని జిల్లా కన్వీనర్ ప్రెసింగి ఆదినారాయణ నిర్వహించారు.కాకినాడ సామర్లకోట ఉప్పుటేరు కెనాల్ ప్రక్షాళన ఓం భవనం ప్రగతి ఎం ఎస్ ఎన్ చార్టీస్ పరిరక్షణ శాంతిఆశ్రమం అభివృద్ధి బుడమేరు వాగు వరదల అంశాలను ప్రధానంగా చర్చించారు. సంబధిత అంశాలపై నాలుగు కమిటీలను జిల్లా ప్రతినిధులతో నియమించారు. ప్రతి నెల జిల్లా సమావేశం నిర్వహణ చేయాలని తీర్మానించారు. పర్యావరణ హితం ముంపు నివారణ కరువు విముక్తి ఆధ్యాత్మిక చారిత్రాత్మక ప్రకృతి వారసత్వ సంపదలను గుర్తించి పరిరక్షించే చర్యలకు పీపుల్స్ వరల్డ్ కమీషన్ ఆన్ డ్రాఫ్ట్ అండ్ ఫ్లడ్ జాతీయ ప్రభుత్వేతర సంస్థ సేవలందిస్తుందని డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ప్రధాన అంశాలపై ఏర్పాటైన నాలుగు కమిటీలు కార్యాచరణ నివేదికలను అందిస్తారన్నారు. జిల్లా చాప్టర్ అధ్యక్షులుగా పద్మశ్రీ డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రెసింగి ఆదినారాయణ ఉపాధ్యక్షులుగా లక్కరాజు సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ చిట్ల కిరణ్ కుమార్ కార్యదర్శిగా దూసర్లపూడి రమణరాజు ట్రెజరర్ గా నందమూరి వినోద్ కుమార్ గౌరవ సభ్యులుగా చిలుకూరి రాంకుమార్ కోకా మృత్యుంజయరావు సీమకుర్తి సురేఖ డాక్టర్ శాంతి విజయ పాల్ ఎపి జె విను నందిగం కిషోర్ కుమార్ ఆలపాటి శ్రీనివాసరావు వక్కలంక రామకృష్ణ చిక్కాల సుబ్రహ్మణ్యే శ్వర రావు దుగ్గన బాబ్జీ ఆకుల ప్రవీణ్ ఎన్నికయ్యారు.పులి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తహీనత పై అవగాహన పెంచుకోవాలి



డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు

**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 9 :**రక్తహీనత పై అవగాహన కలిగి ఉండాలని హిమోగ్లోబిన్ పరీక్ష చేయించుకోవాలని పళ్ళు ఆకు కూరలు కాయగూరల ఆహారాన్ని గర్భిణీ స్త్రీలు తప్పక తీసుకోవాలని తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య కార్యనిర్వాహక కార్యదర్శి అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్ పర్సన్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శ్రీ పద్మా రామ్ క్లబ్ అధ్యక్షులు పెంకె శివకుమార్ అధ్యక్షతన గర్భిణీ స్త్రీలకు పండ్లు బిస్కెట్స్ పంపిణీ చేయడం జరిగినది. డాక్టర్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రతినెలా క్రమం తప్పకుండా వైద్యుని సంప్రదించాలని వారి యొక్క సూచనలు పాటించాలని కోరారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అలయన్స్ గవర్నర్ అలై వనం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి నెల ఈ కార్యక్రమం చేపడతామని ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్నటువంటి సిబ్బంది లైఫ్ మెంబర్లుగా జాయిన్ అవ్వడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో కరప పి హెచ్ సి పి ఎం ఎం ఎస్ వై ప్రోగ్రాంలో డాక్టర్ శ్రీనివాస్ నాయక్ డాక్టర్ పెద్దిరెడ్డి శ్రావ్య గైనకాలజిస్ట్ సి హెచ్ ఓ రత్నకుమారి,కే రాజగోపాల్ రావు, ఎం పి హెచ్ ఎస్ యమ్ డి వి సత్యనారాయణ, హెచ్ వి, ట్రెజరర్ వివి వి వరప్రసాద్ కరప పీహెచ్సీ సిబ్బంది ఎం.ఎల్ హెచ్ పీ లు ఏఎన్ఎం హెల్త్ అసిస్టెంట్ ఆశాలు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# ఘనంగా కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన.





**కె గంగవరం పెన్ పవర్ నవంబర్ 9:**మండల కేంద్రమైన కె గంగవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఉత్సవ విగ్రహాలను గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం గోపూజ చేసి,లక్ష బిల్వార్చన పూజ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు వాసం శెట్టి సుభాష్ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రి సుభాషను ఘన స్వాగతం పలికారు. శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారికి లక్ష బిల్వార్చన కార్యక్రమం వేద పండితులు బ్రహ్మశ్రీ వెలవలపల్లి సోమేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరిపించినారు.మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం కుటుంబ సభ్యులు,నల్లూరి తిరుపతి రాయుడు కుటుంబ సభ్యులు,నేమాని సత్యనారాయణ(పెర్టిలైజర్స్ సత్తిబాబుగారు), సలాదివెంకన్న, ఈదర రమేష్ బాబు కుటుంబ సభ్యులు గ్రామంలోని భక్తులు కుటుంబ సమేతంగా లక్ష బిల్వార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం లక్ష పత్రి పూజ, కుంకుమార్చన, రుద్ర హోమం, మూలమంత్రం ఆవరణ, గణపతి హోమం, నవగ్రహ హోమములు, జ్యోతిర్లింగార్చన, జరిపించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు నేమాని అబ్బు, అల్లూరి దొరబాబు,తాడాల రాంబాబు, నేమాని ప్రసాద్ బాబు, గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోరమాండల్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 9 :**రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ అడబాల ట్రస్ట్ కార్యాలయంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు కోరమండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి మల్లీశ్వరి మాట్లాడుతూ తమ సంఘ అధ్యక్షురాలు అయిన వెంకట దుర్గావతి సూచనల మేరకు ప్రతి నెలా ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు సమకూరుస్తున్నామని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సహాయపడే వేదికగా కోరమండల్ మహిళా సంక్షేమ సంఘం సేవలు అందిస్తుందని అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జీ. కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆర్థిక పరిపుష్టి కలిగిన వారందరిలో దానగుణం ఉండాలని అన్నారు. ఇతరులకు సహాయం చేయడంలో కలిగే సంతృప్తి మరి ఎందులోనూ లభించదని కృష్ణమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలీ అవర్ , లక్ష్మీ సృజన, మోహిని కుమారి,అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, చింతపల్లి సుబ్బారావు, రాజా తదితరులు పాల్గొన్నారు.


# కార్తీక మాసంలోలి అన్నదానం పుణ్య పదం

లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఓం నమశ్శివాయ



**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 9 :**పవిత్రమైన కార్తీక మాసంలో అన్నదానం చేస్తే విశేషమైన ఫలితాలు లభిస్తాయి అని లయన్స్ క్లబ్బు జోన్ చైర్మన్ ఓం నమశ్శివాయ పేర్కొన్నారు. రమణయ్యపేటలో లయన్స్ క్లబ్ ప్రాంతీయ చైర్మన్ పద్మ తులసి సౌజన్యంతో వృద్ధులకు భోజన వితరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏది దానం చేసినా మరికొంత ఇస్తే బాగుంటుందనిపిస్తుందని కానీ అన్నం పెట్టినప్పుడు మాత్రం తిన్నవాళ్లు కడుపు నిండింది ఇక చాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తారని అన్నారు. కార్తీక మాసంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పద్మ తులసి అభినందనీయురాలని ఓం నమశ్శివాయ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, జి కృష్ణమోహన్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కుడా చైర్మన్ గా తుమ్మల రామస్వామి (బాబు)



**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 9** :కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కూడా )కి తుమ్మల రామస్వామిని చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. జనసేన కాకినాడ జిల్లా అధ్యక్షులుగా ఉన్న తుమ్మల రామస్వామి (బాబు) గత అసెంబ్లీ ఎన్నికలలో జనసేన తరపున పెద్దాపురం నుంచి పోటీ చేయగా, ఈ దఫా జరిగిన ఎన్నికలలో టీడీపీ, బీజేపీతో కూటమిగా ఏర్పాటు కావడంతో చినరాజప్ప గెలుపునకు కృషి చేసారు. దీంతో తుమ్మల బాబుకి గుర్తింపుగా చైర్మన్ పదవి లభించింది.

## సిపిఎం ప్రజా పోరు పోస్టర్ ఆవిష్కరణ



**కాకినాడ, పెన్ పవర్ నవంబర్ 9** :ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రజా పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక సుందరయ్య భవన్ లో
పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.
సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు దువ్వ శేష బాబ్జి లు మాట్లాడుతూ మోడీ పాలనలో మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు పెరుగుతున్నాయని విమర్శించారు.దేశంలో పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్య ఉందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేసారు.
నవంబర్ 14వ తేదీ వరకు జిల్లా లో వివిధ ప్రాంతాల్లో ప్రజలను కలుసుకొని కరపత్రాలు పంచుతూ, ప్రభుత్వ విధానాలు తెలియజేస్తూ, ప్రజలు చెప్పేది వింటూ క్యాంపెయిన్ నిర్వహిస్తామని తెలిపారు.14 వ తేదీన మండల కేంద్రాల్లో జరిగే ధర్నాలలో ప్రజలు భాగస్వాములు కావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె వీరబాబు, టి.రాజా పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్





**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 9:** గురుకుల పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జగ్గంపేట జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. శనివారం ఆయన జగ్గంపేట గ్రామ శివారులో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను ఉపాధ్యాయులను, విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. క్లాస్ రూమ్స్ లో విద్యార్థులు నేలపై కూర్చుంటున్నారని 250 బెంచీలు కావాలని, పడుకోవడానికి బెడ్స్ లేక నేల మీద పడుకుంటున్నారని బెడ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే పాఠశాలలో ఆయాల కొరత కారణంగా ఇబ్బందులు పడుతున్నామని వెంటనే ఆయా పోస్టులు భర్తీ చేయాలని, సోలార్ సిస్టం ఏర్పాటు చేయాలని, పాఠశాల గ్రౌండ్ అంతా తుప్పలు పట్టి పాములు పాఠశాలలోకి వస్తున్నాయని ఇక్కడ తుప్పలు కొట్టించాలని తుమ్మలపల్లి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఉన్న సాంఘిక సంక్షేమ పాఠశాలను సందర్శిస్తున్నామన్నారు. ఈ సమస్యలపై ఏపీఓతో మాట్లాడడం జరిగిందని రెండు రోజుల్లో తుప్పలు కొట్టే ఏర్పాట్లు చేస్తారన్నారు. అలాగే గ్రౌండ్ మట్టితో ఫిల్లింగ్ చేస్తామన్నారు. ముఖ్యంగా విద్యార్థులు కూర్చోవడానికి ఇబ్బందిగా ఉండటంతో బెంచీలు ఏర్పాటు చేయాలని డిసిఓను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన పార్టీ మండల అధ్యక్షులు మరిసే రామకృష్ణ, మాదారపు వీరబాబు, ఎంపీటీసీ దొడ్డ శ్రీను, రాజనాల శ్రీను మొగలి గంగాధర్, సూరపురెడ్డి నరేష్, గుంటముక్కల చిన్న, గోకాడ రమణ, కోలమూరు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలి-ఎస్ ఐ డి.భూషణం





**గంగవరం,పెన్ పవర్,నవంబర్ 9:**యువత అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని గంగవరం ఎస్సై డి.భూషణం అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మండల స్థాయిలో విద్యార్థులకు యువతకు వ్యాసరచన, క్యారమ్స్, చదరంగం పోటీలను మండల స్థాయిలో నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన విజేతలకు శనివారం గంగవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై యువత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని గ్రామంలో జరిగే అభివృద్ధి సమాజ సేవా కార్యక్రమాల్లో యువత పాల్గొనాలని సూచించారు. నేడు గిరిజన విద్యార్థులకు ఎన్నో అవకాశాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రధానంగా బాలికలు బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని బాల్య వివాహాలు కారణంగా అనేక అనర్థాలు జరుగుతున్నాయని, బాల్య వివాహాలను వ్యతిరేకించాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వరలక్ష్మి, పిడి నాగమణి ,డిప్యూటీ వార్డెన్ లావణ్య, ఏఎస్ఐలు రజాక్ , పోలీస్ సిబ్బంది పాఠశాల సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవ స్వామి గోపాలస్వామికి విరాళం






**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 9:**ర్యాలి గ్రామంలో వేంచేసియున్న అతి పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం శనివారం కార్తీక మాసం శ్రవణా నక్షత్ర మాస కళ్యాణం సందర్భముగా ఏలూరు పట్టణానికి చెందిన కొఠారు లక్ష్మి, స్వామి వారికి 105 గ్రా.ల వెండి గిన్నెవిలువ 10,000 రూ,బాహూకరించారు. విశాఖపట్నం కి చెందిన పూజిత్ కార్తికేయ నేహా కుటుంబ సభ్యులుశ్రీ జగన్మోహిని కేశవ, గోపాల స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం ఆలయ సన్నిధిలో జరిగే అన్నదాన పథకానికి 10,116 రూ విరాళం సమర్పించారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రోచాలతో ఆశీర్వచనం అందించగా ఆలయ కార్య నిర్వహణ అధికారి బి. వెంకటరమణమూర్తి స్వామి వారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.

## ధర్నాకుభవన నిర్మాణ కార్మికులు తరలిరండి.



**రాజమహేంద్రవరం రూరల్, పెన్ పవర్, నవంబర్ 09**. ఆంధ్రప్రదేశ్ భవన %ఇ%నిర్మాణ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 11న రాజమండ్రి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే భవన నిర్మాణ కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, ఏపీ భవన %ఇ% నిర్మాణ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు పిలుపు నిచ్చారు. శనివారము ఉదయం 11 న జరిగే కరపత్రాలను దేవీచౌక్, మల్లయ్య పేట, రాజా థియేటర్ తదితర ప్రాంతాలలో పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ భవన నిర్మాణం కు కు ప్రధానమైన ప్రకృతిలో సహజంగా దొరికే ముడి సరుకు న ఇసుక అని, ఈ ఇసుక పూర్తిస్థాయిలో గత ఐదు మాసాలుగా అందుబాటు లో లేదని, ఇసుక లేని కారణంగా భవన నిర్మాణ కార్మికులకు పూర్తిగా ఉపాధి కోల్పోయే పరిస్థితి వచ్చిందని, నిర్మాణాలు ఎక్కడెక్కడికే నిలిచిపోవడం వల్ల కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో భవన నిర్మాణ కార్మికులు సతమతమవుతున్నారని, ఆయన అన్నారు. మరోపక్క ప్రభుత్వం ఇసుకపై నూతన పాలసీ విధానం తీసుకొచ్చిన ఆ విధానం అమలు చేయడంలో ప్రభుత్వ అధికారులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారని ఆయన అన్నారు. ఇసుకపై అధికారుల పర్యవేక్షణ కరువైందని, అధికార పార్టీకి చెందిన వారే ఇసుకను అడ్డగోలుగా దోచుకుంటున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇసుక నిల్వ స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వమే ఇసుక సరఫరా చేయాలని, ఇసుక పై అన్ని రాయితీలు ఎత్తివేయాలని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును యధావిధిగా పున ప్రారంభించి సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఆ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు మంజూరు చేస్తున్న పథకాలన్నీ ఆంధ్ర రాష్ట్రంలో కూడా భవన నిర్మాణ కార్మికులకు వర్తింప చేయాలని ఆయన అన్నారు. నిర్మాణం,బిల్డింగ్ ప్లాన్ లో వసూలు చేస్తున్న 1 శాతం సెస్సు నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని ఆయన అన్నారు. ఇసుక మాఫియాని అరికట్టి సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలుకు పోరాడాలని, రండి, కదలి రండి, మన సంక్షేమ బోర్డు నిధులు మనవి, మన నిధులు మనకే ఖర్చు చేయాలని పోరాడుదాం, నవంబర్ 11వ తేదీన సోమవారం ఉదయం 10 గంటలకు రాజమండ్రి సబ్ కలెక్టర కార్యాలయం వద్ద జరిగే భవన నిర్మాణ కార్మికుల ధర్నాకు తాపీ మేస్త్రిలు, కూలీలు, కార్పెంటర్ల, టైల్స్ ,గ్రానైట్ ,ఎలక్ట్రిషన్లు, ప్లంబర్స్,తదితర రంగాల కార్మికులు పనులు ఒక్క రోజు సెలవు ప్రకటించి పనులు పక్కనపెట్టి రావాలని మధు తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ధర్నా




**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 9:** జగ్గంపేట శివారు రంగవల్లి నగర్ లో అగ్ని ప్రమాదం వలన ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన రోజువారి కూలీ భద్రాసి శివ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జగ్గంపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరుణాకుల వీరాంజనేయులు వినతి పత్రం ఇచ్చారు. దీనిపై తహసీల్దార్ రమేష్ సానుకూలంగా స్పందించి సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆందోళనకారులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్సిఎస్ నాయకులు డి.సురేష్, డాన్ శ్రీను, ఆంధ్ర, జంపెల్లి దర్గా, వి.అరవాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.సి.కాలనీ వాసులకు అవగాహన సదస్సు



**వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.9:**మండలంలోని వి.ఆర్.పురం బి.సి ఎస్సీ.కాలనీ గ్రామంలో శనివారం ఎం.పి.డి.ఓ హెచ్.శశి భూషణ్,రావు ఆద్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా ఎం.పి.డి.ఓ శశి భూషణ్,రావు మాట్లాడుతూ ఎన్.ఆర్.జి.యస్.ద్వారా వచ్చే ఉపాధి హామీ పనులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలని,ప్రభుత్వం ద్వారా ఎస్.సి.లకు వచ్చే పదాకాలను నేరుగా లబ్దిదారులకు అందే విదంగా తగు చర్యలు తీసు కుంటామని,ఎస్.సి కార్పోరేషన్, ద్వారా ప్రజలకు వచ్చే రుణాలు గురించి పై అధికారులతో మాట్లాడతానని,ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చూ స్తామని,ఎస్.సి కాలనీ వాసులకు భరోసా ఇచ్చారు. ఉపాధి హామీ పథకం ద్వారా మట్టి రహదారులు ఏర్పాటు చేస్తామని,ప్రజలకు అందుబాటులో ఉంటామని,ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే నేరుగా తెలియ జేయాలని,కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్.సి.కాలనీ వాసులు సర్వరాజ్.తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై దాడి- ఇద్దరు అరెస్టు




**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 09:**ఆలమూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ఆలమూరు, కపిలేశ్వర పురం మండలాల్లోని వివిధ గ్రామాల్లో అనధికారికంగా మద్యం బాటిళ్లు విక్రయిస్తున్న స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఆలమూరు ఎక్సైజ్ సీఐ ఐడీ నాగేశ్వరరావు కథనం ప్రకారం చెముడులంకలోని స్థానిక బస్టాండు సమీపంలోని హైవే పక్కన ఒక షెడ్ లో అనధికారికంగా మద్యాన్ని విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు స్థానిక ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం రాత్రి దాడులు నిర్వహించారు, ఈదాడిలో ఎనిమిది మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని బెల్ట్ షాపును నడుపుతున్న ఎన్.సీతారామయ్యను అరెస్ట్ చేశారు. అలాగే కపిలేశ్వరపురంలో బెల్ట్ షాపును ఏర్పాటు చేసి మద్యాన్ని విక్రయిస్తున్న ఎన్.తమ్మయ్యను శనివారం అరెస్టు చేసి అతని దగ్గర ఉన్న 12 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు ఎక్సైజ్ ఎస్సై పి.రాంబాబు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.
ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆలమూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నాగేశ్వరరావు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిభందనలు మేరకు అనుమతి ఇచ్చిన షాపులలో మినహా మిగతా ప్రదేశాల్లో మద్యం విక్రయించరాదన్నారు. అనధికారికంగా షాపులు ఏర్పాటు చేస్తే ఎక్సైజ్ శాఖకు సమాచారం అందించాలన్నారు. అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన పేర్కొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి సుభాష్

- ప్రభుత్వపరంగా ఇద్దరికీ ఉద్యోగ అవకాశాలు
- ప్రభుత్వం అండగా నిలుస్తోంది మంత్రి హామీ



**కాజులూరు పెన్ పవర్, నవంబర్ 9:** మండల పరిధిలోని శలపాక గ్రామానికి చెందిన బత్తుల చెన్నయ్య, బత్తుల రమేష్, బత్తుల రాజు కుటుంబ సభ్యులను శనివారం సాయంత్రం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. పైన తెలిపిన ముగ్గురు వ్యక్తులు దీపావళి రోజున సెలపాక గ్రామంలో చోటు చేసుకున్న ఘటనలో మృతి చెందారు. ఈ ఘటనలో భర్తలను కోల్పోయి దీన స్థితిలో ఉన్న రెండు కుటుంబాలకు మంత్రి ధైర్యం చెప్పారు.ఉపాధి కోసం చిన్నయ్య భార్య బత్తుల అనసూయ, రాజు భార్య బత్తుల సాయి లక్ష్మి కుటుంబాలను పోషించేందుకు ఉపాధి కోసం గల్పదేశాలకు వలస వెళ్లారు. ఇటీవల శలపాక గ్రామంలో చోటు చేసుకున్న ఘటనలో చిన్నయ్య ,కుమారుడు రమేష్, చిన్నయ్య తమ్ముడు రాజు ప్రాణాలు కోల్పోవడంతో, గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారి భార్యలు ఉన్నఫలంగా తిరిగి స్వగ్రామానికి చేరుకున్నారు.దీంతో ఆ కుటుంబ సభ్యులు రోద్దున పడ్డారు.సమాచారం తెలుసుకున్న మంత్రి సుభాష్

శలపాక గ్రామం చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ నేపథ్యంలో హత్యలు జరిగిన ఘటన మంత్రికి వినిపిస్తూ వారంతా బోరున విలపించారు. ముందుగా చిన్నయ్య భార్య, రాజు భార్య మాట్లాడుతూ మా భర్తలను హత్య చేసిన వారిలో పొట్లకాయల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో పాటు, మరో వ్యక్తి పొట్లకాయల సాయి అను అసామి తప్పించుకు తిరుగుతున్నాడని మంత్రికి వివరించారు. హత్యలో ప్రధాన పాత్ర సాయి అనే వ్యక్తిదే అని మంత్రి కి వివరించారు.సాయి అను వ్యక్తి ని పోలీసులు తక్షణం అరెస్టు చేసి,మాకు న్యాయం చేయాలని మంత్రిని కోరారు. అతని వలన మా కుటుంబానికి ప్రాణహాని ఉందని పోలీసుల సమక్షంలో మంత్రికి తెలియజేశారు. అలాగే గ్రామస్తులు,గ్రామ పెద్దలు ఆరో వ్యక్తి సాయని అరెస్టు చేయాలంటూ వారంతా బాధితుల తరపున మాట్లాడారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ ఆ విషయాన్ని పోలీసులు చూసుకుంటారంటూ బాధితులకు ధైర్యం చెప్పారు.బాధిత కుటుంబ సభ్యులలో ఎవరెవరు ఎంతెంత చదువుకున్నారనే దానిపై మంత్రి సుభాష్ వివరాలు తెలుసుకున్నా రు.బాధిత కుటుంబంలో మృతుల భార్యలకు సంబంధించి ఇద్దరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని మంత్రి భరోసా ఇచ్చారు. అలాగే బత్తుల శ్రీవల్లి కుమారుడికి సాయం చేస్తానని, మరోసారి కలుస్తానని మంత్రి అన్నారు.అవకాశం ఉంటే బత్తుల శ్రీవల్లికి కూడా ఉద్యోగ అవకాసం కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి తెలిపారు.ఈ లోపుగా పార్టీ సీనియర్ నాయకులు చంద్రు వీర్రాజు చౌదరి కలుస్తారని మంత్రి పేర్కొన్నారు. అనంతరం గొల్లపాలెం ఎస్సైతో సాయి అనే వ్యక్తి కోసం చర్చించారు. బాధితులు ఎవరు అధైర్యం చెందాల్సిన పనిలేదని,చట్టంపని చట్టం చేస్తోందన్నారు. మీకు ఏ అవసరం వచ్చినా ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు.కార్యక్రమంలో మంత్రి వెంట గ్రామ సర్పంచ్ పోతుల గనిరాజు, పేపకాయల బాబ్జి,వాళ్ల అర్జునరావు, అంగర కృష్ణ,కొల్లి హనుమంతు, పోతురాజు భీమారావు,వనుం వీరబ్రహ్మం, పితాని లీలా శంకర్,పిచ్చుకల రవికృష్ణ, గొల్లపాలెం ఎస్సై ఎం. మోహన్ కుమార్,కరప ఏఎస్సై మూర్తి, కోరంగి, గొల్లపాలెం ,కరప పోలీసులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని ఇచ్చే అడవి తేగ దుంపలు



**వై రామవరం, పెన్ పవర్,నవంబర్ 9 :** అడవి ప్రాంతంలో అత్యధికంగా లభించే కందమూలలో అడవి తేగ దుంపలకు ప్రత్యేక స్థానం ఉందని,వీటి వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుంది గిరిజన పెద్దలు అంటున్నారు.

పూర్వకాలంలో అటవీ ప్రాంతంలో నివసించే ఆదివాసీలు ఈ దుంపలనే ఆహారంగా తీసుకుని జీవించేవారని తెలిపారు. వ్యవసాయ పంటలు చేతికి అందని సమయములో అటవీ ప్రాంతం నుండి వివిధ రకాల కందమూలాలను సేకరించి జీవనం సాగించేవారు అని అంటున్నారు. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రస్తుత తరానికి ఈ దుంపల సంగతి తెలియదని గిరిజన పెద్దలు అంటున్నారు. పూర్వకాలములో రామలక్ష్మణులు సీత అరణ్యవాసం, అజ్ఞాతవాసంలో ఈ కందమూలలనే తిని జీవించారని పురాణ గాథలలో వివరించారని అంటున్నారు. అడవిలో జీవించే అడవి పందులు ఈ దుంపలను ఆహారంగా సేకరిస్తాయని తెలిపారు. ప్రస్తుతం కొందరు గిరిజనులు ఈ దుంపలను సేకరించి మంగళవారం అడ్డతీగల వారపు సంతలో అమ్మకాలు చేస్తున్నారని తెలిపారు.

# నూతన రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



**రావులపాలెం పెన్ పవర్ నవంబర్ 9:**రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో నెక్కంటి సీ ఫుడ్స్ ఫ్యాక్టరీ వద్ద సి ఎస్ ఆర్ నూతనంగా నిర్మించిన రోడ్డును శనివారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గ్రామ అభివృద్ధి జయంగా ప్రతి గ్రామంలోని అభివృద్ధి పదములో నడిపించడానికి కూటమి ప్రభుత్వం ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి సుబ్బలక్ష్మి నాగేశ్వరరావు, గుత్తుల పట్టాభి రామయ్య, మిరియాల రాము,యర్రంశెట్టి రాము మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ






**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 9 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు 30 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 3,41,360, అన్నదాన విరాళాల ద్వారా రూ. 1,19,324, కేశ ఖండన ద్వారా రూ. 6,040, తులాభారం ద్వారా రూ. 550, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 39,735, మొత్తం రూ. 5,07,008 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశామని, సుమారు పది వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# నర్సిపూడి కోటి దీపాల మహోత్సవం గోడ పత్రికను ఆవిష్కరించిన పాపారావు



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 09:**ఈనెల 13న ఆలమూరు మండలం నర్సిపూడి గ్రామంలో ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో అత్యంత వైభవంగా నిర్వహించే శ్రీ లక్ష్మీ నారాయణ స్వామివారి క్షీరాబ్ధి ద్వాదశి కోటి దీపాల మహోత్సవం గోడ పత్రికను ప్రముఖ పారిశ్రామికవేత్త, శ్రీ మురళీకృష్ణ సంస్థల అధినేత, కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు స్వగృహం నందు కోటి దీపమహోత్సవ నిర్వహణ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. ముందుగా కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాపారావును ఘనంగా సన్మానించారు. అలాగే 13న కోటి దీపాల మహోత్సవానికి హాజరు కావలసిందిగా ఈసందర్భంగా వారు పాపారావును కోరారు.

# తంటికొండ వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం

- జగ్గంపేట నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ధి సురేష్




**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 9:** తంటికొండ వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అని జగ్గంపేట నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ధి సురేష్ అన్నారు. కార్తీకమాసం రెండవ శనివారం పురస్కరించుకొని తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలో ఉన్న తంటికొండ వెంకటేశ్వరస్వామిని బద్ది సురేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే తంటికొండ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకోవడం గొప్ప అనుభూతి ఇచ్చిందన్నారు. తమ ప్రియతమ నేత జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా నియమితులు కావడంతో జగ్గంపేట నియోజకవర్గంలోని హిందూ దేవాలయాలను టీటీడీ నిధులతో అభివృద్ధి చేస్తారన్నారు. అనంతరం బద్ది సురేష్ ను తంటికొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గెడ్డం బాబు, కంద మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వ్యాప్త అఖండ దివ్య నామ సంకీర్తన ప్రారంభం

- 24 గంటల పాటు సాయి నామ సంకీర్తన కార్యక్రమం





**రావులపాలెం పెన్ పవర్ నవంబర్ 9:**భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో శనివారం సాయంత్రం రావులపాలెం శ్రీ సత్యసాయి అష్టదళ సేవాపుష్పం (సేవా కేంద్రం) లో ప్రపంచ వ్యాప్త సత్యసాయి అఖండ నామ సంకీర్తన ఘనంగా ప్రారంభమైనది. ఈ సందర్భంగా స్థానిక సత్యసాయి సేవా సంస్థ చైర్మన్ కొవ్వూరు వివేకానంద రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సుమారు 172దేశాలల్లో ప్రపంచ శాంతికై భగవాన్ శ్రీ సత్యసాయి మందిరాల్లో ఒకే సమయంలో శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభించి ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు 24 గంటలు సాయి భక్తులు నామ సంకీర్తనం చేస్తారని ఆదివారం సాయంత్రం 6 గంటలకు మహా మంగళ హారతితో నామ సంకీర్తన ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరి బ్రహ్మారెడ్డి, మన్యం పర్వత వర్ధనరావు, యస్.వి.యస్.రెడ్డి, చిర్ల వెంకటరెడ్డి, అత్యధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

**కాజులూరు, పెన్ పవర్, నవంబర్ 9:** మండల పరిధిలోని గొల్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం గర్భిణీ స్త్రీలకు లీలా కళ్యాణి సాధన క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో పౌష్టికాహారం, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వర్రావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం లోలీలా కళ్యాణి సాధన క్లబ్ అధ్యక్షులు సలాది పుష్పావతి,వనుం శ్రీనివాసరావు, నున్నా వెంకటేశ్వర్రావు, బోలా సురేష్ బాబు, పబ్బినీడి లక్ష్మీ,ఈలి లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# రేకులషెడ్డు నిర్మాణానికి ఆర్థిక సాయం వాసుపల్లి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 09.:** దుకాణం రేకుల షెడ్డు నిర్మాణానికి పేద మహిళకు రూ 5000 లను దక్షిణ వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణే ష్ కుమార్ చేయూతనందించారు. ఆశీలమెట్ట కార్యాలయంలో శనివారం ఉదయం రాపాడ లక్ష్మి కి రూ.5000 ల సొంత నిధులను వాసు పల్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటో స్టూడియో షెడ్డు నిర్మాణా నికి తన వంతు సాయం అందించానన్నారు. సేవే పరమావధిగా ప్రజలే దేవుళ్ళుగా భావిస్తూ దక్షిణ నియోజకవర్గ ప్రజలు ఎప్పుడు తనకి కుటుంబ సభ్యులేనని వారి కష్టంలో తనకు తోచినైన సహాయం అందించడం బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. అధికారంలో ఉన్నప్పుడు నిత్యం ప్రజలతో ప్రజా దర్బార్ ద్వారా ప్రభుత్వం ద్వారా అందిస్తున్న అనేక పథకాలు చేరువ చేశామన్నా రు. నేడు దైవ నిర్ణయంలో ప్రజల తీర్పులో అధికారంలో లేనప్పటికీ ఒకే విధంగా సేవలు అందించాలని దృక్పథంతో జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులు మదర్ తెరిసా ఆదర్శంగా బాబాసా హెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నిత్యం ప్రజా సేవలో ఉంటామని వాసుపల్లి గణేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

# 66 వార్డ్ లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన



**గాజువాక :పెన్ పవర్,నవంబర్09** 2024 రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కొత్త గాజువాక, కణితి రోడ్ 66వ వార్డు, పాత మున్సిపల్ ఆఫీసు ఎదురుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పార్టీ నాయకులు చేపట్టారు . నమోదు కార్యక్రమంలో సుమారు 400 పైచిలుకు తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి మొహమ్మద్ రఫీ వార్డు అధ్యక్షుడు మొహమ్మద్ ముర్తజ, జిల్లా కార్యదర్శి గోమాడ వాసు, స్థానిక టిడిపి సీనియర్ నాయకుడు చెరుకూరి నాగేశ్వరరావు పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ సిటి సౌత్ జోన్ ట్రాఫిక్ ఏసిపి వాసుదేవ్ అగనంపూడి శివాలయం సందర్శన



**గాజువాక:పెన్ పవర్, నవంబర్ 09 :** శ్రీ ఉమామహేశ్వర ఆలయం ఆవరణలో రోడ్డు పై పెదమడక, అగనంపూడి మైన్ రోడ్డు నందు ఇరువైపులా బైకులు పార్క్ చేయడం వల్ల ప్రజలకి,భక్తులకు ట్రాఫిక్ అంతరాయం జరుగుతున్న సందర్భంగా సౌత్ జోన్ విశాఖ సిటీ ట్రాఫిక్ ఎసిపి వాసు దేవ ,దువ్వాడ సీఐ వేంకటేశ్వర రావు ఆలయాన్ని సందర్శించారు . ఆలయ కమిటీ సభ్యులతో వాహనములు నిలుపు రాదు అనే బోర్డులను పెట్టమని సూచించారు .రాంగ్ పార్కింగ్ చేసిన బైక్ లకు ఫైన్ వేయడం జరుగుతుందని తెలిపారు . పెదమడక , శివారు గ్రామాల ప్రజల పోలీసులు కు సహరించాలని కోరారు.

ఆలయం ఆవరణలో వెహికల్ పార్కింగ్ చేసిన వాహనము లకు శివాలయం కమిటీ వారికి ఏ సంబంధం లేదని ఒక ప్రకటనలో తెలిపారు.

# సిపిఎం పార్టీ గూడెం కొత్తవీధి మండల కార్యదర్శిగా అంపురంగి బుజ్జిబాబు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 9:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గాలికొండ ఎంపీటీసీగా సీపీఎం పార్టీ నాయకుడిగా మండలంలో వివిధ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలతో అనునిత్యం ప్రజా కార్యక్రమాలపై స్పందిస్తూ ముందుకు వెళ్తున్న బుజ్జిబాబును మండల సిపిఎంపార్టీ కార్యదర్శిగా నియమిస్తూ సిపిఎం పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది.



# వెంకటేశ్వరరావు సేవలు మరువలేనివి. మాజీ ఎమ్మెల్యేతలారి



**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 9.** దేవరపల్లి తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన దొడ్డి గర్ల వెంకటేశ్వరరావు పదవీ విరమణ సభ శనివారం దేవరపల్లిలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగం ఒక వరం అన్నారు. ఉద్యోగ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయని వాటిని అధిగమిస్తూ ముందుకు సాగాలన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన తహసిల్దార్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ వెంకటేశ్వరరావు సేవలు మరువలేనివని కింది స్థాయి నుండి ఒక ఉన్నతమైన ఉద్యోగిగా ప్రజలకు ఎన్నో సేవలు అందించారు అని కొనియాడారు. ఉన్నత అధికారుల మన్ననలను అందుకున్నారన్నారు. అటువంటి ఉద్యోగుల్ని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వెంకటేశ్వరరావు శేష జీవితం సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని సభికులు కోరారు. అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తన 32 ఏళ్ల ఉద్యోగ జీవితంలో ఎన్నో అనుభవాలు జీవిత పాఠాలను నేర్పయన్నారు. గ్రామస్థాయి వీఆర్ఏ నుండి సీనియర్ జూనియర్ అసిస్టెంట్లుగా ఇంచార్జ్ సివిల్ సప్లై డిటిగా రెవెన్యూ ఇన్స్పెక్టర్గా తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించానన్న ఆత్మ తృప్తి ఉందన్నారు. దేవరపల్లి, గోపాలపురం, జంగారెడ్డిగూడెం తదితర ప్రాంతాల్లో తన సేవలందించాను అన్నారు. తన ఉద్యోగ జీవితంలో తనకు సహకరించిన ఉద్యోగ మిత్రులకు, ఉన్నత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రభావతి వెంకటేశ్వరరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ పదవీ విరమణ కార్యక్రమానికి దేవరపల్లి, గోపాలపురం మండలాలరెవెన్యూ ఉద్యోగులతో పాటు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక సమస్య కు పరిష్కారం-సువర్ణ రాజు





**గోపాలపురం,పెన్ పవర్, నవంబర్ 9:**మండలంలోని కరగపాడు గ్రామపంచాయతీలో భూ వివాదానికి సంబంధించిన సమస్యకు పరిష్కారం లభించిందని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు శనివారం విలేకరులకు తెలిపారు. గ్రామాల్లోని ఒక వ్యక్తికి పంచాయతీకి మధ్య స్థల విషయమై గత కొన్ని ఏళ్ల క్రిందట వివాదం తలెత్తిందన్నారు. సమస్య జిల్లా కలెక్టర్ దృష్టికి సైతం వెళ్లిందని అయితే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. వెంటనే స్పందించి గ్రామానికి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన ప్రముఖుల సమక్షంలో ఇరువురు వ్యక్తుల్ని కూర్చోబెట్టి మాట్లాడి వారి ఇద్దరి మధ్య నెలకొన్న మనస్పర్ధలను తొలగించి విభేదాలను పరిష్కరించినట్లు సువర్ణ రాజు తెలిపారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అందరూ ఐక్యతతో ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం మారుమూల పంచాయతీల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్న చిన్న మనస్పర్ధలను విడనాడి పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి నాగలక్ష్మి, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కే వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు ఆకుల సుబ్రహ్మణ్యం, బి నాగరాజు, గంగారావు, సనారి, నాగేశ్వరరావు, గ్రామ ప్రముఖులు రాజ్ కుమార్, శివ, రాంబాబు, బాలు, నరేష్, మల్లేశ్వరరావు, వెంకటేశులు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక:ఈతకోట హైస్కూల్ హెచ్ఎం కృష్ణారెడ్డి

**రావులపాలెం పెన్ పవర్ నవంబర్ 9:**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఫెలో టీచర్' విభాగంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి రావులపాలెం మండలం ఈతకోట జడ్పీపి హెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.ఎస్.వి.కృష్ణారెడ్డి ఎంపికయ్యారు.శనివారం విద్యాశాఖ నుండి ఆదేశాలు వెలువడ్డాయి. ఈ నెల 11వ తేదీన విజయవాడలో జరగనున్న ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ఈ అవార్డును కృష్ణారెడ్డికి ప్రధానం చేయనున్నారు. విద్యారంగంలో విశేష కృషి చేసి ఇప్పటివరకూ ఏ అవార్డుకూ దరఖాస్తు చేయని ప్రధానోపాధ్యాయులను విద్యా శాఖ అధికారులు గుర్తించి గౌరవించే విధంగా ఈ ఏడాది 'ఫెలో టీచర్ అవార్డు'ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పరిచింది.

కృష్ణారెడ్డి చేసిన కృషి:

ఉమ్మడి రాష్ట్రం నుండీ సాంఘిక శాస్త్ర పాఠ్య పుస్తక రచయితగా ఉన్నారు. ఆరు నుండి పదవ తరగతి పాఠ్య పుస్తకాల తయారీలో రచయితగా, అనువాద కునిగా, ఎడిటర్ గా సేవలు అందించారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం వారు నిర్వహించు పదవ తరగతి సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తక రచయితగా పనిచేసారు. ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ చరిత్ర, అర్థ శాస్త్రం, రాజనీతి శాస్త్రాల పాఠ్య పుస్తకాలను రచయితగా, అనువాదకునిగా పనిచేసారు. ఓపెన్ స్కూల్ విద్యార్థులకోసం ఆడియో పాఠాలను రూపొందించారు. ప్రముఖ దినపత్రికలకు ఎడ్యుకేషనల్ కాలమిస్ట్ గా సేవలందించారు. యుటిఎఫ్ వారి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకోసం రూపొందించు మోడల్ పేపర్ల రూపకల్పనలో గత పదేళ్ళుగా సేవలందించారు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యా పరిశోధనా శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో జరిగే ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణలలో సాంఘిక శాస్త్రంలో స్టేట్ రిసోర్స్ పర్సన్ గా సేవలు అందించారు. అనేక ఉపాధ్యాయ శిక్షణా మాడ్యూల్స్ రూపకల్పన చేసారు. ప్రభుత్వ , ప్రైవేటు రంగాలలోని అనేక మంది ఉపాధ్యాయులకు నూతన పాఠ్యపుస్తకాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండీ సాధారణ పరీక్షల విభాగం వారికి మెటీరియల్ రచయితగా, ప్రశ్నాపత్రాల రూపకర్తగా, ఆడియో మెటీరియల్ రూపకర్తగా సేవలందించారు. విద్యార్థులకోసం సాంఘిక శాస్త్రంలో స్టూడెంట్ హ్యాండ్ బుక్స్ ను రూపొందించారు. అనేక రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి శిక్షణా కార్యశాలల్లో పాల్గొన్నారు.సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకోసం, వారికి బోధనలో, మూల్యాంకనంలో మార్గదర్శనం చేయడం కోసం 'ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర వహించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల కోసం, విద్యార్థుల కోసం %ఙఙ.ఎవర్ంశీఎఖ్రీఝఎష్ట్రవతీ.ఎశీఎ% అనే వెబ్ సైట్ ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులకు మార్గనిర్దేశనం చేయడం కోసం పద్నాలుగు వేల మంది ఉపాధ్యాయులతో వాట్సాప్, కుటుంబ గ్రూపులను నిర్వహిస్తున్నారు. కరోనా సమయంలో జూమ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఆ పాఠాల వీడియోలను యుట్యూబ్ లో ఉంచారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యా పరిశోధనా శిక్షణా సంస్థ వారికి లైవ్ ప్రజంటర్ గా పనిచేశారు.

గతంలో ఆయన ప్రధానోపాధ్యాయునిగా పనిచేసిన జగన్నాధగిరి, గంటి, ప్రస్తుతం పని చేస్తున్న ఈతకోట పాఠశాలల్లో విద్యార్థులకు దాతల సహకారంతో, తాను స్వయంగా లైబ్రరీ, సైన్స్ ల్యాబ్ వంటి అవస్థాపనా సౌకర్యాలు, పాఠశాలకు, విద్యార్థులకు ఫర్నిచర్ ఏర్పాటులో కృషిచేసారు.తెలుగు, సంస్కృత అకాడమీ వారు ప్రచురించిన డి.ఎస్.సి. ఎస్.జి.టి., స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్ర పుస్తకాలలో రచయితగా పనిచేశారు. ఈయన ఎప్పుడూ అవార్డులకోసం దరఖాస్తు చేయలేదు. ఈయన కృషిని గుర్తించి 2022 లో కోనసీమ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా కృష్ణారెడ్డిని ఎంపిక చేసి కలెక్టరు శుక్ల సత్కరించారు. 2023 లో సెంటా (%జజుచీూా%) సెంటర్ ఫర్ టీచర్ అక్రిడిషన్ వారు నిర్వహించిన పరీక్షలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం పొంది ఇంగ్లీషు మాధ్యమ బోధనలో ఉత్తమ ఉపాధ్యాయునిగా సత్కరింపబడ్డారు. 2024 లో కె.వి.ఆర్. మరియూ విజయలక్ష్మి ట్రస్ట్ వారిచే 'ఉత్తమ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా సత్కరింపబడ్డారు. విద్యార్థులను అన్ని రంగాలలో ఉన్నత స్థానంలో నిలబెట్టడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న శ్రీ కృష్ణారెడ్డికి అవార్డు ప్రకటించడం పట్ల నిజమైన గురువును సత్కరించినట్లుగా తాము భావిస్తున్నట్లు ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# సైన్స్ ఎగ్జిబిషన్ పరిశీలన,

- ఉత్తమ విద్యార్థులకు అవార్డులు బహూకరణ,
- విద్యార్థులను ఉత్తమ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలి
- అడవివరం గురుకుల పాఠశాల సందర్శనలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం నవంబర్ 09 :**విద్యార్థులను ఉత్తమ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని, దానికి గల కసరత్తును చేయా లని గురుకుల పాఠశాల బోధకులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నా రు. విద్యా ర్థుల తప్పొప్పులను సరిదిద్ది వారిని మంచి మార్గంలో పయనింపజేయాలని సూచిం చారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గద ర్శకులుగా నిలవాలని, అనుక్షణం వారిని కంటికిరెప్పలా చూసుకోవాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శనివారం ఉదయం అడవివరం ఎస్సీ గురుకుల పాఠశా లను ఆయన సందర్శించారు.అక్కడ పరిస్థి తులను గమనించారు. విద్యార్థులు, ఉపాధ్యా యులతో కాసేపు మాట్లాడారు. విద్యార్థులు రాసిన నోటు పుస్తకాలను ఆసాంతం ఆసక్తిగా చూసిన కలెక్టర్,ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు చేశారు.తప్పులను సరిదిద్దాలని, మనసుతో పని చేయాలని ఉపా ధ్యాయులకు సూచించారు. మొక్కుబడిగా పని చేయొద్దని, అంకితభావంతో బోధన చేయాలని అప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయని హితవు పలికా రు.అనంతరం అదే పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను తిలకించిన ఆయన నిర్వా హకులను, విద్యార్థులను అభినందించారు. డ్రాయింగ్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిని ఆరుగురు విద్యార్థులకు ఆయన చేతుల మీదు గా అవార్డులు, ధృవీకరణ పత్రాలు అందజేశా రు. అనంతరం పాఠశాల పరిసరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్వహణ, ఇతర అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ అంకితభా వంతో పని చేయాలని, విద్యార్థుల పట్ల జాగ్రత్త గా వ్యవహరించాలని సూచించారు.

ఎస్సీ గురుకుల పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్ రూపవతి, ఇతర బోధకులు,సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# గిరిజనులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించండి....!






- దళారి వ్యవస్థ నుండి గిరిజనులను పండించిన పంటలకు కాపాడాలి...!
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్

**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 10:**గిరిజనులు పండించిన పంటలుజీడి కాఫీ పంటలకు దళారి వ్యవస్థ నుంచి కాపాడలని జిల్లా కలెక్టర్ కి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, శనివారం స్థానిక గిరిజన భవన్ లో సిపిఎం పార్టీ ఏడవ మండల మహాసభ, మండల కమిటీసభ్యులు,అధ్యక్షతనజరిగింది,సిపిఎం అఖిలభారత కార్యదర్శి,సితారం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసిమహాసభనివాళులర్పించారు, అనంతరం జరిగిన సభలో ముఖ్యఅతిథిగా వచ్చిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ.., ప్రభుత్వాల విధానాల వల్ల, గిరిజన ప్రాంతంలోపండిస్తున్న,జీడి మామిడి,కాఫీ రైతులకుదళారి వ్యవస్థ నుంచిప్రభుత్వాలు కాపాడలేక పోతున్నాయని మండిపడ్డారు,కొయ్యూరు మండలంలో 30 వేల కుటుంబాలు జీడి మామిడి తోటలనిఆధారప డిబ్రతుకుతున్నారనిఅన్నారు,అలాగే ముంచంగిపుట్టు,4వేల కుటుంబాలు,అనంతగిరి,5000 కుటుంబాలుజీడి మామిడి రైతులుఉన్నారని,సంవత్సరానికి ఒకసారి వచ్చే పంటదళారుల చేతుల్లోకివెళ్ళిపోతుందనిఆవేదన వ్యక్తం చేశారు,ఇదే కాకుండామిగతా మండలాలలో కాఫీ రైతులు రెండు లక్షల పైగా ఎకరాలు సాగు చేస్తున్నారని గుర్తు చేశారు,జీడిమామిడి కాఫీ రైతులఆదాయం మీదదళారుల కన్ను పడిందనిచూడవలసిన అధికారులుప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు,ఇటీవల కాలంలోకాఫీ రైతులకు ఇవ్వవలసిన ప్రోత్సాహనిధులు 5 కోట్లు10 వేల మంది కాపీ రైతులకు ఇవ్వకుండా ఐటీడీఏ అధికారులుపక్క పెట్టాలని అన్నారు,జీడి కాఫీ, రైతులకు గిట్టుబాటుధరకల్పించాలని దళారీ వ్యవస్థ నుండి కాపాడాలని లేదంటే రైతులను కదిలించి చలో కలెక్టరేట్ నిర్వహిస్తామని హెచ్చరించారు, అంతకుముందుమూడు సంవత్సరాల కార్యదర్శినివేదికనుమండల కార్యదర్శి సూరిబాబు ప్రవేశపెట్టారు,తదనంతరంనూతన మండల కమిటీఎన్నిక జరిగింది,తిరిగి మండల కార్యదర్శిగా, ఎస్ . సూరిబాబుని ఏకగ్రీవంగా మండల మహాసభ ఎన్నుకుంది, ఈ కార్యక్రమంలోసిపిఎం మండల నాయకులు,సాన, ప్రసాద్, చిట్టిబాబు, శంకర్రావు, టీ చిట్టిబాబు, జె పెంటయ్యతదితరులు పాల్గొన్నారు.

# భీంపోలు ఆశ్రమ పాఠశాల విద్యార్థిని జన్ని వైశాలి మృతి

- వైద్యులు అందుబాటులో లేకపోవడంతోనే విద్యార్థిని మృతి
- భీమవరం పీహెచ్సీ వైద్యులపై కుటుంబీకులు ఆగ్రహం..




**అనంతగిరి, పెన్ పవర్, నవంబర్ 9 :** మండలంలో భీంపోలు ఆశ్రమ బాలికల పాఠశాలలో కొంతకాలం జ్వరంతో విద్యార్థిని మృతి చెందింది వివరాల్లోకి వెళ్తే....శనివారం భీంపోలు ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాలలో కొద్దిరోజులు జ్వరంతో జన్ని , వైశాలి (11)అనే విద్యార్థిని గత రెండురోజులు గా జ్వరం తో బాధపడుతుండడం తో శనివారం ఉదయం మరింత అస్వస్థతకు గురవడంతో భీంపోలు పాఠశాల సిబ్బంది హుటాహుటిన స్థానిక పిహెచ్సి భీమవరం ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యఅధికారులు అందుబాటులో లేక పోవడంతో వెంటనే తిరిగి శృంగవరపుకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే విద్యార్థిని మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్య సిబ్బంది నిర్ధారించడంతో విద్యార్థిని తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు అయితే ఒకసారిగా ఆసుపత్రి ప్రాంగణమంతా విద్యార్థిని తల్లిదండ్రులు కుటుంబీకులతో ఆందోళన పరిస్థితి నెల కోవడంతో స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ గ్రామ పెద్దల సమక్షంలో కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేయడంతో విద్యార్థిని తల్లిదండ్రుల సరత్తుల మేరకు పాఠశాల యాజమాన్యం అంగీకరించడంతో గొడవలు సద్దుమణిగాయి దీంతో అనంతగిరి ఎస్సై శ్రీనివాస్ రావు కేసు నమోదు చేసి విద్యార్థిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగిస్తామన్నారు,

# జీకే వీధి మండలంలో టెంపుల్ టూరిజం ఏర్పాటుకు ప్రణాళిక

- తహసీల్దార్ టి.రామకృష్ణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 9:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తది మండలంలో టెంపుల్ టూరిజం ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని మండల తహసీల్దార్ టి.రామకృష్ణ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులకు ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గూడెం కొత్తవీధి మండలంలో ఆంధ్ర,తెలంగాణ, ఒరిస్సా,ఛత్తీస్గడ్ రాష్ట్రాలకు చెందిన భక్తులు దారకొండ దారాలమ్మ తల్లి,సీలేరు మారమ్మ తల్లి ఆలయాలకు అధికంగా వస్తున్నారని తెలిపారు.వీటితోపాటు సీలేరు ఐస్ గడ్డ,దారకొండ, దోనిగుమ్మల జలపాతాలు ఆధునికరిస్తే పర్యటకులు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వపరంగా ఈ ప్రాంతాల్లో కాటేజీలు లేవని,హరిత రిసార్ట్స్ వంటి ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి కూడా ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు.ఈ మేరకు ప్రణాళిక తయారుచేసి ప్రతిపాదనలు పంపుతున్నామని పేర్కొన్నారు.అనుమతులు వస్తే టెంపుల్ టూరిజం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.

# నాతవరం లో బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారి రాజేశ్వరి.....

హాస్టల్లో సమస్యలపై జిల్లా అధికారికి మొర పెట్టుకున్న బాలికలు....







**నాతవరం పెన్ పవర్ (నవంబర్ 09):** నాతవరం మండల కేంద్రంలో గల ఎస్సీ బాలికల వసతి గృహాన్ని శనివారం అనకాపల్లి జిల్లా సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారి రాజేశ్వరి,జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఆదేశాల మేరకు తనిఖీ చేస్తున్నామని అన్నారు.బాలికల వసతి గృహంలో పిల్లలతో మాట్లాడుతుండగా పిల్లలు త్రాగునీరు సౌకర్యం సరిగ్గా లేదని,కరెంటు బల్బులు లేవని గత నాలుగు రోజుల క్రితం ఆకతాయిలు అల్లర్లు చేశారని తెలిపారు.జిల్లా అధికారి రాజేశ్వరి మాట్లాడుతూ పిల్లలు ధైర్యంగా ఉండాలని, పిల్లల హాస్టల్లో ఎంతమంది ఉన్నారనే విషయాన్ని స్థానిక ఉన్నత పాఠశాల హెచ్ఎం తో మాట్లాడుతామని పిల్లలు తల్లిదండ్రులతో కూడా మాట్లాడతామని అన్నారు.ఎ ఎస్ డబ్ల్యు నెలలో రెండుసార్లు విజిట్ చేయాలని జిల్లాలో 80 హాస్టల్స్ ఉన్నాయని కొన్ని హాస్టల్లో రిపేర్లు లో ఉన్నందున వాటిని త్వరలో సి ఎస్ ఆర్ నిధులతో రిపేర్ చేస్తామని, నాలుగైదు చోట్ల పర్మినెంట్ వార్డెన్లు లేక ఇబ్బందిగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో డీఎస్సీ ప్రవేశపెట్టినప్పుడు హెచ్ డబ్ల్యు పోస్టులు వస్తాయని అప్పుడు వాటిని భర్తీ చేస్తామని అన్నారు.మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ రజక మాట్లాడుతూ ఎస్సీ బాలికల వసతి గృహంలో గిరిజన బాలికలు,మైనార్టీ బాలికలు, వెనుకబడిన వర్గాల వారు ఎక్కువగా ఉంటున్నారని, అటువంటి బాలికలకు రక్షణ లేదని దాని వలన పిల్లలు ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు.నాతవరం బాలికల వసతి గృహం గ్రామానికి దూరంగా ఉందని అల్లర్లకు పాల్పడుతున్నారని హాస్టల్ నుండి బాలికలు కిలోమీటర్ నడిచి బడికి వెళ్ళవలసి ఉందని దానివలన పిల్లలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. బాలికల వసతి గృహాన్ని గ్రామంలోకి మారిస్తే బాగుంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాతవరం మండలం తాసిల్దార్ ఏ.వేణుగోపాల్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్తు "నిధుల దుర్వినియోగంపై" ప్రత్యేక అధికారితో దర్యాప్తు చేయించండి.!

- ఉమ్మడి కూటమి నాయకులు ఆనందరావు,నాగమణి, సరస్వతి డిమాండ్!
- 14 ,15 ఆర్థిక సంఘం నిధులు ఏమయ్యాయి?
- సర్వసభ సమావేశంలో అడిగితే సమాధానం చెప్పడం లేదు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 9:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల ప్రజా పరిషత్ కేటాయించిన నిధులు భారీ స్థాయిలో స్వాహా జరిగాయని వీటిపై ప్రత్యేక అధికారితో సమగ్ర విచారణ జరిపించి నిధులు స్వాహా చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గూడెం కొత్తవీధి మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీ ఆనందరావు,ఎంపీటీసీలు నాగమణి,సరస్వతి డిమాండ్ చేశారు.2021 నుండి 2024 వరకు మండల ప్రజా పరిషత్ కు ఎంత మేరకు జిల్లా పరిషత్ నుండి ప్రభుత్వం నిధులు విడుదల చేసింది అన్న విషయం మండల ప్రజా పరిషత్ లోని ఎంపీటీసీ లకు కనీస సమాచారం ఇవ్వలేదని ఎంపీపీ,ఎంపీడీవో కలిసి తమ ఇష్టానుసారం నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఈ విషయంపై గతంలోనే అల్లూరి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు కూడా చేశామని వారన్నారు.ప్రతి మండల ప్రజా పరిషత్తు సర్వసభ సమావేశంలో ఈ విషయం సభ దృష్టికి తీసుకువచ్చి నిధుల వివరాలు చేపట్టిన పనులు చేసిన తీర్మానాలు వంటివి పూర్తిస్థాయిలో సభ్యులకు శ్వేత పత్రం విడుదల చేయాలని కోరిన అధికారులు నెమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని చాలా ప్రాంతాలలో పనులు చేయకుండానే నిధులు స్వాహా చేశారని ఎంపీపీ ఎంపీడీవో తమ ఇష్టానుసారం ఎంపీటీసీ సభ్యులకు తెలియకుండానే నిధులు స్వాహా చేశారని దీనిపై అల్లూరి జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి ప్రత్యేక అధికారి ద్వారా నిధుల దుర్వినియోగంపై సమగ్ర దర్యాప్తు జరిపి నిధులు స్వాహా చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.2021 నుండి 2024 వరకు జిల్లా పరిషత్ నుండి ప్రభుత్వం మంజూరు చేసిన మండల పరిషత్తు నిధుల విషయమై శ్వేత పత్రం విడుదల చేయాలని వైస్ ఎంపీపీ ఆనంద్ రావు ఎంపీటీసీలు నాగమణి,సరస్వతి డిమాండ్ చేశారు. అధికారులు తక్షణం స్పందించి నిధుల విషయమై శ్వేత పత్రం విడుదల చేయకపోతే ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

# తేనెటీగల దాడిలో గాయపడ్డ మహిళలకు పరామర్శ

ఆసుపత్రిలో తరలించి చికిత్స అందిస్తున్నా కుటుంబ సభ్యులు



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 09:**సామాలు కోతకు వెళ్లి తేనెటీగల దాడిలో గాయపడ్డ మహిళలకు వివిధ పార్టీల నాయకులు శనివారం ఆసుపత్రిలో పరామర్శించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం, జోలాపుట్టు గ్రామ పంచాయతీ, కులబీరు గ్రామానికి చెందిన మహిళలపై శనివారం మధ్యాహ్నం తేనెటీగలు దాడి చేశాయి. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన సంఘటన స్థలంలో చేరుకొని వారిని లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తరలించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న జోలపుట్టు పంచాయతీ సర్పంచ్ దొర నీలకంఠం, వైసిపి జిల్లా కార్యదర్శి అరబీరు జగబంధు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగన్రాయ్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ..కులబీరు గ్రామ మహిళలు దొర సోయిత, రుక్మిణి, కిముడు దొసుద, దొర జోన్మూతి, దొర లక్ష్మి, దొర గోర లు సామలు పంటకోతకు వెళ్లి కోత కోస్తున్న క్రమంలో సుమారు 3 గంటల సమయంలో తేనెటీగల గుంపు వచ్చి ఆ మహిళలపై దాడి చేశాయని బాధిత మహిళలు తెలిపినట్లు వారు అన్నారు. వారిని కుటుంబ సభ్యులు లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్చి ప్రథమ చికిత్స అందించారని, వారిలో నలుగురిని మెరుగైన చికిత్స కోసం ముంచంగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించినట్లు వారు తెలిపారు. తేనెటీగల దాడిలో గాయపడ్డ మహిళల్లో సర్పంచ్ నీలకంఠం భార్య సోయిత, కుమార్తె రుక్మిణి ఉండడం గమనార్హం. తేనెటీగల దాడిలో గాయపడిన మహిళలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరినట్లు వారు పేర్కొన్నారు.

# మహిళలపై తేనెటీగల దాడి - జెడ్పీ చైర్ పర్సన్ పరామర్శ



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 09.**తేనెటీగల దాడిలో గాయపడ్డ మహిళలకు ఉమ్మడి విశాఖ జిల్లా చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఆసుపత్రిలో పరామర్శించారు. ముంచంగిపుట్టు మండలం, జోలపుట్టు పంచాయతీ, కులబీరు గ్రామానికి చెందిన మహిళలు దొర సోయిత, రుక్మిణి, కిముడు దొసుద, దొర జోన్మూతి, దొర లక్ష్మి, దొర గోర లు శనివారం సామలు కోతకు వెళ్లి కోత కోస్తున్న క్రమంలో మధ్యాహ్నం 3 గంటల సమయంలో తేనెటీగల గుంపు వచ్చి మహిళలపై దాడి చేశాయి. వారిని కుటుంబ సభ్యులు లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్చి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కొరకు స్థానిక ముంచంగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర ముంచంగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రంలో వెళ్లి బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. బాధిత మహిళల్లో జోలపుట్టు పంచాయతీ సర్పంచ్ నీలకంఠం భార్య దొర సోయిత, కుమార్తె రుక్మిణి ఉండటం గమనార్హం. తేనెటీగల దాడిలో గాయపడిన మహిళలను పరామర్శించిన వారిలో వైసిపి మండలపార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు, సుజనకోట ఎంపీటీసి మజ్జి సుబ్బలక్ష్మి, నాయకులు జెవివిఎన్ మూర్తి తదితరులు ఉన్నారు.

# ఏపీఎస్ ఆర్టిసి రీజినల్ బోర్డు చైర్మన్ గా సివేరి దోన్నుదొర!

నామినేటెడ్ పదవుల్లో దోన్ను దొరకు పార్టీ అధిష్టానం అవకాశం

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,నవంబర్9:**అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జ్ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ నాయకుడు సివేరి దోన్ను దొరకు శనివారం ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో విజయనగరం జోన్ ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ బోర్డు చైర్మన్ గా నియమిస్తూ కూటమి ప్రభుత్వం,టిడిపి అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది.ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అరుకు లోయ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉమ్మడి కూటమి నాయకత్వంలో ఆ టికెట్ ను బిజెపి అభ్యర్థికి కేటాయించడంతో దోన్ను దొరను అరకులోయ తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇన్చార్జిగా నియమించడం జరిగింది.తాజాగా ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో విజయనగరం జోన్ ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ బోర్డు చైర్మన్ గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది.



# రాష్ట్ర "గిరిజన సహకార సంస్థ" చైర్మన్ గా కిడారి శ్రావణ కుమార్!

కిడారి సేవలను గుర్తించి నామినేటెడ్ పదవి ప్రకటించిన టిడిపి అధిష్టానం



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,నవంబర్ 9:**అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మాజీ మంత్రి కిడారి శ్రావణ కుమార్ కు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ అధ్యక్షునిగా నియమిస్తూ కూటమి ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాలను జారీ చేసింది. రాష్ట్ర మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తెలుగుదేశం పార్టీ చేపట్టే అన్ని రకాల కార్యక్రమాలను నిర్విరామంగా చేపడుతూ అరకు పార్లమెంటు పరిధిలో పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేయడం జరిగింది.ఆయన చేసిన పనులకు గుర్తింపుగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం శనివారం ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో క్యాబినెట్ హోదా కలిగిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ గా నియమిస్తూ ఆదేశాలను జారీ చేసింది.

# కేంద్రమంత్రులు... అయితే ఏంటీ...

**విజయవాడ, నవంబర్ 9, పెన్ పవర్:** కేంద్రంలోనూ, రాష్ట్రంలో నూ తెలుగుదేశం పార్టీ అనుకూల ప్రభుత్వాలే ఉన్నాయి.పైగా టిడిపి సహకారం లేనిది కేంద్ర ప్రభుత్వం నడవని పరిస్థితి.ఈ తరుణంలో టిడిపికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులపై చంద్రబాబు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఏపీలో అభివృద్ధి పనులపై దృష్టి సారించింది కూటమి ప్రభుత్వం.ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే..పెద్ద ఎత్తున అభివృద్ధి చేపట్టాలని భావిస్తోంది.అందులో భాగంగా రూ.5407 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా నిర్మించనున్న విద్యుత్ సబ్స్టేషన్ల నిర్మాణానికి సీఎం చంద్రబాబు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఎన్టీఆర్, గుంటూరు, చిత్తూరు, నంద్యాల, శ్రీ సత్య సాయి, శ్రీకాకుళం అనకాపల్లి, కృష్ణ, ప్రకాశం, తిరుపతి, కడప జిల్లాల్లో విద్యుత్ సబ్ స్టేషన్లనిర్మాణాన్ని ప్రారంభించారు సీఎం చంద్రబాబు.అయితే ఇచ్ఛాపురంలో జరిగిన కార్యక్రమానికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హాజరు కాలేదు. దీంతో సీఎం చంద్రబాబు చురకలాంటించారు. గుంటూరు జిల్లా తాళ్లాయపాలెంలో 55 కోట్లతో నిర్మించిన కె.వి గ్యాస్ ఇన్సులేటెడ్ విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. అక్కడ నుంచి మిగతా జిల్లాల్లో సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన సీఎం చంద్రబాబు ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు.శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో జరిగిన కార్యక్రమానికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఎందుకు రాలేదని కలెక్టర్ ను ప్రశ్నించారు.కార్యక్రమానికి ఆహ్వానం పంపలేదా అంటూ అడిగేసరికి.. కలెక్టర్ పంపమని చెప్పుకొచ్చారు. దీనిపై మాట్లాడారు చంద్రబాబు. ఎంత బిజీగా ఉన్నా ప్రజలకు దూరం కాకూడదు కదా.. వర్చువల్ గా కూడా జాయిన్ కావచ్చు. మంత్రులైన ఎంపీ లేనన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ప్రజలతో మమేకం కావాలి. దీని నుంచి తప్పించుకోకూడదు అంటూ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడును ఉద్దేశించి సీఎం చంద్రబాబు



అన్నారు.మరోవైపు తాళ్లాయపాలెంలో సీఎం చంద్రబాబు తో పాటు అదే జిల్లాకు చెందిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. ఆయనను సైతం ఉద్దేశించి చురకలంటించారు చంద్రబాబు. ప్రారంభోత్సవ సమయంలో అక్కడ శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం ఫోటో సెషన్ జరిగింది. అప్పుడు చంద్రబాబు పెమ్మసానిని పిలిచారు. వచ్చి తన పక్క నిలబడాలని చెప్పారు. చంద్రశేఖరు ఇటు రా నువ్వు మంత్రివయ్యా, ఎంపీ వి కూడా.. ప్రోటోకాల్ వల్ల సెంటర్ స్టేట్ ప్రాబ్లం రాకుండా అంటూ వ్యాఖ్యానించారు. అంతటితో ఆగకుండా ఆరు నెలలు అయింది.

రాష్ట్రానికి ఇంకా డబ్బులు తీసుకురాలేదంటూ నవ్వుతూ వ్యాఖ్యానించారు. ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. మొత్తానికైతే కేంద్ర మంత్రులకు సీఎం చంద్రబాబు నాయుడు చురకలంటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించింది. మొత్తం 25 పార్లమెంట్ స్థానాలకు గాను 21చోట్లకూటమి అభ్యర్థులే ఎంపీలుగా గెలిచారు.కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా మారింది.ఈ తరుణంలో ఎన్డీఏలో చేరిన తెలుగుదేశం పార్టీకి రెండు మంత్రి పదవులు లభించాయి. శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ఏకంగా క్యాబినెట్ హోదా దక్కుతూ పౌర విమానయాన శాఖను ఇచ్చారు ప్రధాని మోదీ. తొలిసారిగా గుంటూరు నుంచి ఎంపీగా గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్ కు సహాయ మంత్రి హోదా దక్కింది. ఈ ఇద్దరు యువ ఎంపీలే. అందుకే చంద్రబాబు సైతం ఈ ఇద్దరు పేర్లు సిఫారసు చేశారు. అయితే తాజాగా ఈ ఇద్దరినీ ఉద్దేశిస్తూ చంద్రబాబు చురకలాంటించడం విశేషం. తెర వెనుక ఏం జరిగిందని టిడిపి శ్రేణులు ఆరా తీస్తున్నాయి.

# సచివాలయాల భవిష్యత్తుపై నీలినీడలు

**విజయవాడ, నవంబర్ 9, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో ఐదేళ్ల క్రితం వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామ, వార్డు సచివాలయాల భవిష్యత్తుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సచివాలయ వ్యవస్థ ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. గత మూడు నాలుగు నెలలుగా సచివాలయ ఉద్యోగులకు ఎలాంటి విధులు లేకపోవడంతో వాటిని ప్రక్షాళన చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కేవలం పెన్షన్ల పంపిణీ మాత్రమే సచివాలయ సిబ్బంది చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అక్టోబర్ 2 నుంచి గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 15వేలకు పైగా గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేశారు.

గ్రామ, వార్డు సచివాలయాల్లో రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 30వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఒక్కో సచివాలయంలో ఎనిమిది నుంచి పది మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.

వైసీపీ హయంలో ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలతో పాటు సంక్షేమ పథకాల అమలులో గ్రామ, వార్డు సచివాలయాలు కీలక పాత్ర పోషించాయి.

ప్రతి సచివాలయం పరిధిలో సగటున 1500-2వేల కుటుంబాలు లేదా గరిష్టంగా 4-5 వేల జనాభాను విభజించి కేటాయించారు. ప్రతి సచివాలయం పరిధిలో ప్రతి యాభై ఇళ్లకు ఓ వాలంటీర్‌ను నియమించారు.

ఏపీపీఎస్సీ నియామకం ద్వారా లక్షా 30వేల మంది శాశ్వత ఉద్యోగులను సచివాలయాల్లో విధుల కోసం నియమించారు. వైసీపీ హయంలో ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు నేరుగా వాలంటీర్ల ద్వారా సచివాలయాల పర్యవేక్షణలో అందించేవారు.

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్ల సేవలను నిలిపివేశారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచడంతో దాదాపు లక్షమంది స్వచ్ఛంధంగా, రాజకీయ కారణాలతో రాజీనామాలు చేశారు.

ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అంతకు ముందు అమలు చేసిన దాదాపు 23 సంక్షేమ పథకాలు నిలిపివేయడంతో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగలకు చేయడానికి పనేమి లేకుండా పోయింది.

2019లో గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థకు రూపకల్పన చేసినపుడు ఉద్యోగులకు సంబంధించిన సర్వీస్ నిబంధనలు, పదోన్నతులు, విధుల కేటాయింపు వంటి అంశాలపై స్పష్టత లేకుండానే నియామకాలు పూర్తి చేశారు.

గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసిన తర్వాత వారు ఏ శాఖ పరిధిలోకి వస్తారనే దానిపై ఇప్పటికీ స్పష్టత లేదు. ప్రత్యేకంగా ఓ శాఖను ఏర్పాటు చేసినా విధుల నిర్వహణకు, మాతృ విభాగానికి ఎలాంటి సంబంధం లేదు.

ఉద్యోగుల నియామకం, వారి ప్రొబేషన్ పీరియడ్ కాలం పూర్తైన పది నెలలకు కానీ సర్వీస్ క్రమబద్దీకరించలేదు. ఉద్యోగ నియామకాలు రెండు విడతల్లో జరిగినా మొదట చేరిన వారు సీనియారిటీ కోల్పోయారు.

గత నాలుగు నెలలుగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు చేయడానికి ఎలాంటి విధులు లేవు. రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయ ఉద్యోగులు తమకు ఏదైనా బాధ్యతలు అప్పగిస్తారేమోనని ఎదురు చూస్తున్నారు.

గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని పంచాయితీల్లో కానీ పట్టణాల్లో మునిసిపాలిటీ, లైన్ డిపార్ట్‌మెంట్లలో అనుసంధానించాలనే ప్రతిపాదన ఉంది.

సచివాలయాలను ప్రస్తుతం ఉన్న విధానంలోనే కొనసాగించడంపై రాజకీయంగా భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. పంచాయితీల అధికారాలను హరించేలా ఉన్న సచివాలయాలను పంచాయితీల్లో విలీనం చేయాలని ఏపీ పంచాయితీరాజ్ ఛాంబర్ మొదటి నుంచి డిమాండ్ చేస్తోంది.

పట్టణ ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్లు, నాయకుల చేతుల్లో సచివాలయాలు చిక్కుకుని పౌర సేవల్ని అందించడంలో రాజకీయ ప్రమేయం ఎక్కువైందనే విమర్శల్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది.

సచివాలయాల ద్వారా పాలనలో, పౌర సేవల్లో ప్రత్యేకంగా ఎలాంటి మార్పులు జరిగాయి, ప్రజలకు మేలు జరిగిందా, నష్టం జరిగిందా అనే దానిపై క్షుణ్ణంగా అధ్యయనం జరుగుతోంది. జవాబుదారీతనంతో కూడిన పౌర సేవల్ని అందించడంలో సచివాలయ వ్యవస్థ విఫలమైందనే అభిప్రాయం ప్రజా ప్రతినిధుల్లో ఉంది.

సచివాలయ వ్యవస్థ ద్వారా కేవలం పెన్షన్ల పంపిణీ, సంక్షేమ పథకాలను వాలంటీర్లతో అందించే పని మాత్రమే జరిగేది.

సచివాలయ సిబ్బందికి గౌరవ ప్రదమైన ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపును కోరుతున్నారు. గతంలో వాలంటీర్లు చేసిన పనుల్ని ఉద్యోగులతో చేయించడంపై అసంతృప్తి వ్యక్తం అవుతున్నా సచివాలయ ఉద్యోగుల సేవల్ని వినియోగించుకోవడం, ఖాళీలను సచివాలయ సిబ్బందితో భర్తీ చేయడంపై కూడా కసరత్తు జరుగుతోంది.

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ప్రస్తుతం ఉన్న స్వరూపంలో సచివాలయ వ్యవస్థ కొనసాగకపోవచ్చు. వాటి స్వరూపం, విధుల కేటాయింపు, బాధ్యతలు, జవాబుదారీతనం విషయంలో మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# పోలవరం ప్రాంతవాసులకు కష్టాలే..



**ఏలూరు, నవంబర్ 9, పెన్ పవర్:** ఆ ఊరు దేశం యావత్తు ప్రజలకు తెలుసు.. పర్యాటకులు అక్కడి నుంచి లాంచీలు ఎక్కుతుంటారు. ప్రధాని నుంచి మంత్రుల వరకు అక్కడేం జరుగుతోందని ఆరా తీస్తుంటారు. వారం వారం ముఖ్యమంత్రి కూడా ఆ ఊరు విజిట్ చేస్తుంటారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులు నిరంతరం పర్యటిస్తుంటారు. ఇంత గొప్ప పేరున్న ఆ ఊరు చివరకు ఎటూ కాకుండా పోతుంది. వ్యాపారాల్లేవు. పనులు లేవు. అన్నీ వలసలే. బహుళార్ధ సాధక నీటి ప్రాజెక్టు ఆ ఊరి పేరు మీదే దేశవ్యాప్తంగా సుపరిచితం అయింది. అయితే ఏంటంటారా, పేరు గొప్ప ఊరు దిబ్బ అని అంటున్నారు ఆ ఊరు వాళ్ళు. ఆ ఊరే జాతీయ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మిస్తున్న పోలవరం. పోలవరానికి అభివృద్ధి అందని ద్రాక్ష అయింది.పోలవరం ప్రాజెక్టుతో ఊళ్లకు ఊళ్లు ఖాళీ అయిపోయాయి. వందలాది ఎకరాలు భూసేకరణలో పోయింది. ఉపాధి కరువై పొట్ట చేత పట్టుకొని వలసలు పోవాల్సిన దుర్భర పరిస్థితులు దాపరించాయి. కూలి పనులు లేక పనులు కోసం పొరుగూళ్లకు పరిగెడుతున్నారు. పూట గడవని గట్టు పరిస్థితులు నెలకొంటున్నాయి. వ్యాపారాలు లేక దుకాణాలన్నీ వెలవెలబోతున్నాయి. ఈ పరిస్థితులకు తోడు ఆకాశాన్నంటుతున్న ధరలతో పేద,మధ్యతరగతి ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. జీవన ప్రమాణాలు దిగజారిపోతున్నాయి. ప్రాజెక్ట్ తో పోలవరం ప్రాంత వాసుల ముఖ చిత్రాలు పూర్తి గా మారిపోతున్నాయి.లక్షలాది ఎకరాలకు సాగునీరు, కోట్లాది మంది ప్రజలకు తాగునీరు అందుతుందని, రాష్ట్రం సస్యశ్యామలంగా మారుతుందని ప్రాజెక్టును ప్రజలు స్వాగతించారు. ప్రాజెక్టు పూర్తయి పోలవరం అభివృద్ధి చెందుతుందని కలలుగన్నారు. కానీ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాలేదు.. సరికదా పోలవరం ప్రాంతవాసుల జీవితాలలో కష్టాలు, కన్నీరు మిగిల్చింది. పోలవరం ప్రాజెక్టుతో ఏజెన్సీ గిరిజన గ్రామాలన్ని ప్రభుత్వం ఖాళీ చేయించింది. వేలాదిగా నిర్వాసితులు పునరావాసాలకు తరలివెళ్లిపోయారు. ఏజెన్సీలోని వందలాది ఎకరాల సాగులో లేకుండా ఉన్నాయి. ఈ ప్రభావం నేరుగా మండల కేంద్రం పోలవరం మీద పడి బతుకులకు భద్రత లేకుండా పోయింది. పోలవరం ప్రాజెక్టు కుడి కాలువకు, పట్టిసీమ ఎత్తిపోతలకు పథకానికి, ప్రాజెక్టులో వచ్చిన వ్యర్థమైన మట్టిని డంప్ చేయడానికి, నిర్వాసితుల పునరావాస గ్రామాల నిర్మాణానికి వందలాది ఎకరాలను సేకరించింది. దీంతో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయింది.వ్యవసాయ కూలీలకు పనులు సరిపడా లేకుండా పోయిందని కుంజం నాగబాబు, పెంటా పోసియ్య, ముళ్ల కేదరి, దేరా భద్రమ్మ, వల్లూరి సూర్యకుమారి తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలకు, గ్రామాలు ఖాళీ చేసి పునరావాస గ్రామాలకు వేలాది మంది తరలిపోవడంతో అన్ని రకాల వ్యాపార దుకాణాలు కొనేవారు లేక వెలవెలబోతున్నాయి. దీనివల్ల వ్యాపారస్తులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని నాళం గాంధీ, మండవల్లి బాబ్జి, బెజవాడ రామకృష్ణ, కోరసిక నాగబాబు, భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్స్ పనులు కోసం రాజమండ్రి, కొవ్వూరు,తాడేపల్లిగూడెం, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వలస వెళుతున్నారు. రోజువారీ కూలీలు ఇప్పటికే ఊరు విడిచి పెట్టి, పొరుగుళ్ళకు పొట్ట చేత పట్టుకుని వలస పోతున్నారని ప్రజలు వాపోయారు. వారం వారం జరిగే సంత కూడా జనాలు లేక బోసిపోతోంది. ఇప్పటికైనా పాలకులు పోలవరం ప్రజలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వీరి జీవన ప్రమాణాలు పెంచి అభివృద్ధి చెయ్యాలని కోరుకుంటున్నారు.

## తిరుపతిలో 32 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్

**తిరుపతి, నవంబర్ 9, పెన్ పవర్:** ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో ప్రపంచస్థాయి స్పోర్ట్స్ కాంప్లెక్స్ అందుబాటులోకి రానుంది. ఈ దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. 32 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం దిశగా అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( శాప్) ఛైర్మన్ అనిమేని రవి నాయుడు, తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గం టీడీపీ అధ్యక్షుడు నర్సింహ యాదవ్‌తో కలిసి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిశారు. సరికొత్త ప్రణాళికలతో రాష్ట్రంలో క్రీడా నైపుణ్యాభివృద్ధి కోసం నూతన క్రీడా పాలసీ తెచ్చినట్లు వివరించారు.ఇటీవలే సీఎం చంద్రబాబు నాయుడు ఆమోదించిన నూతన క్రీడా పాలసీలోని పలు అంశాలపై చర్చించారు. అలాగే తిరుపతి జిల్లాలో ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణంపై ఈ సమావేశంలోనే ప్రతిపాదనలు వచ్చాయి. ఈ కాంప్లెక్స్ నిర్మాణం కోసం అవసరమయ్యే 32 ఎకరాల భూ సేకరణకు సహకారం అందించాల్సిందిగా శాప్ ఛైర్మన్ రవి నాయుడు.. తిరుపతి జిల్లా కలెక్టర్‌ను కోరారు. అలాగే స్మార్ట్ సిటీ నిధుల సాయంతో శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ పునరుద్ధరణ పనులకు సహకరించాల్సిందిగా కోరారు. అలాగే కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధులతో శ్రీకాళహస్తి స్పోర్ట్స్ కాంప్లెక్స్ చుట్టూ కాంపౌండ్ వాల్స్ నిర్మాణంపైనా చర్చించారు. జిల్లాలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనపైనా చర్చించినట్లు తెలిసింది.మరోవైపు ప్రపంచ స్థాయిలో మన రాష్ట్ర, దేశ ఖ్యాతిని పెంచే శక్తి క్రీడలకు ఉందన్న తిరుపతి కలెక్టర్.. తిరుపతిని క్రీడలకు ప్రధాన గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో నూతన క్రీడా విధానం అమలుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. తిరుపతి జిల్లాలో అవసరమైన క్రీడా సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను కల్పించడంలో పూర్తి సహాయాన్ని అందిస్తామని తిరుపతి కలెక్టర్.. శాప్ ఛైర్మన్‌కు తెలిపారు. మరోవైపు ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో నూతన క్రీడా పాలసీకి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. అలాగే ఒలింపిక్స్, ఆసియా క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించే క్రీడాకారులకు రాష్ట్రం నుంచి అందించే ప్రోత్సాహకాలను కూడా భారీగా పెంచారు.

## 11 నుంచి భవానీ దీక్షలు

**విజయవాడ, నవంబర్ 9, పెన్ పవర్:** ఏటా కార్తీక మాసంలో మొదలయ్యే భవానీ దీక్షలు నవంబర్ 11 నుంచి ప్రారంభం కానున్నాయి. 40 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తూ దీక్షలు చేపడతారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు భవానీ దీక్షలు ధరిస్తారు. ఏటా లక్షలాది మంది భవానీ దీక్షదారులు ఇంద్రకీలాద్రికి తరలి వస్తుంటారు. 2007 వరకు దసరా ఉత్సవాలతో పాటు భవానీ దీక్షల కార్యక్రమాన్ని నిర్వహించే వారు. దసరా ఉత్సవాల చివరి రోజుల్లో దీక్షల విరమణ చేసేవారు. భవానీ దీక్షదారుల్ని దర్శనాలకు అనుమతించే క్రమంలో జరిగిన తొక్కిసలాటలో పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరగడంతో దసరా ఉత్సవాలో సంబంధం లేకుండా భవానీ దీక్షల్ని చేపడుతున్నారు.ఈ ఏడాది నవంబర్ 11 నుంచి భవానీ దీక్షలు ప్రారంభం కానున్నట్టు ఆలయ ఈవో కేఎస్ రామారావు తెలిపారు. 11వ తేదీ ఉదయం 11గంటలకు మండల దీక్ష స్వీకరణ ప్రారంభిస్తారు. 15వరకు దీక్షల స్వీకరణ కార్యక్రమాన్ని కొనసాగిస్తారు.డిసెంబర్ 1వ తేదీన అర్థమండల దీక్ష స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అర్థ మండల దీక్షలు డిసెంబర్ 5న ముగుస్తాయి. డిసెంబర్ 14వ తేదీన సత్యనారాయణ పురంలోని శివరామకృష్ణ క్షేత్రం నుంచి అమ్మవారి కలశజ్యోతి ఉత్సవాన్ని ప్రారంభిస్తారు. సాయంత్రం ఆరున్నర నుంచి నగరోత్సవంలో అమ్మవారి ఉత్సవ మూర్తులను ఊరేగిస్తారు. డిసెంబర్ 21వ తేదీ నుంచి దీక్షల విరమణ ప్రారంభిస్తారు. 25వ తేదీ వరకు దీక్షల విరమణ కొనసాగుతుంది. దీక్షల ముగింపు నేపథ్యంలో అగ్ని ప్రతిష్టాపన, శత చండీయాగం, గిరి ప్రదక్షిణ, భవానీ దీక్షల విరమణ చేపడతారు. డిసెంబర్ 25న ఉదయం పది గంటలకు మహాపూర్ణాహుతితో దీక్షలు ముగుస్తాయి.భవానీ దీక్షల విరమణ నేపథ్యంలో పెద్ద ఎత్తున భక్తులు విజయవాడ తరలి రానున్న నేపథ్యంలో డిసెంబర్ 21 నుంచి 26 వరకు ఆలయంలో ప్రత్యక్ష, పరోక్ష ఆర్జిత సేవల్ని రద్దు చేస్తారు. అమ్మవారికి జరిగే సేవల్ని ఏకాంత సేవలు నిర్వహిస్తారు.కార్తీక మాసం నేపథ్యంలో మల్లేశ్వర స్వామికి ప్రతి రోజూ మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్రలింగార్చన, ప్రతిరోజూ మధ్యాహ్యం మూడు నుంచి ఏడు గంటల వరకు నిర్వహిస్తారు. మల్లేశ్వర ఆలయంలో జరిగే పూజలకు రూ.500 రుసుము చెల్లించి ఈ సేవల్లో పాల్గొనవచ్చు. కార్తీక సోమవారం ఏకాదశి, పౌర్ణమి సవేలు, మాస శివరాత్రి రోజుల్లో ఏకాదశ రుద్రాభిషేకాలు, బిల్వార్చన పూజలు నిర్వహిస్తారు. ఈ పూజల్లో పాల్గొనడానికి రూ.2వేలు చెల్లించాలి.

## ఏపీలో బీర్ల కొరత



**కడప, నవంబర్ 9, పెన్ పవర్:** ఏపీలో కొత్త ఎక్సైజ్ పాలసీ అందుబాటులోకి వచ్చి చాలా రోజులు అయ్యింది. అన్ని బ్రాండ్లను అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు అన్ని అందుబాటులో లేవనే టాక్ వినిపిస్తోంది. కొన్ని రోజులుగా మద్యం, బీర్లకు కొరత ఏర్పడింది. దీంతో లిక్కర్ ప్రియులు అసంతృప్తిగా ఉన్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని మద్యం దుకాణాల్లో కొన్ని బ్రాండ్ల మద్యం, బీర్లకు తీవ్ర కొరత ఏర్పడింది. మద్యం వ్యాపారులు ఆర్డర్లు పెడుతున్నా.. కొన్ని బ్రాండ్ల మద్యం, బీర్లు షాపులకు సరఫరా కావడం లేదు. ముఖ్యంగా మద్యం విషయంలో ఇంపీరియల్ బ్లూ (ఐబీ), మెక్ డొవెల్స్ బ్రాండ్లకు కొరత ఉంది. ఇక బీర్ల విషయానికొస్తే.. కింగ్‌ఫిషర్, బడ్‌వైజర్ బీర్ల కొరత తీవ్రంగా ఉందని వ్యాపారులు చెబుతున్నారు. 10 కేసులు ఆర్డర్ పెడితే.. కనీసం ఒక్క కేసు కూడా వచ్చే పరిస్థితి లేదని మద్యం వ్యాపారులు చెబుతున్నారు.ఏపీలో మద్యం షాపుల వ్యాపారం ఆశించిన స్థాయిలో లేదని వ్యాపారులు అంటున్నారు. వైన్ షాపులను దక్కించుకోవడానికి మద్యం వ్యాపారులు లక్షల్లో వెచ్చించారు. కొన్ని చోట్ల ఎంతో కష్టపడి షాపులను ఏర్పాటు చేసుకున్నారు. కానీ.. ఆశించిన స్థాయిలో అమ్మకాలు జరగడం లేదు. దీంతో ఆఫర్లు ప్రకటిస్తూ.. మందుబాబులను ఆకర్షిస్తున్నారు. ఎలాగైన మద్యం అమ్మకాలు పెంచుకోవాలని చూస్తున్నారు. ఆఫర్లు ప్రకటించాక అమ్మకాలు కాస్త పెరిగినట్టు తెలుస్తోంది.అన్నమయ్య జిల్లా, రాజంపేట ప్రాంతాల్లో మద్యం దుకాణాల ముందు ఆఫర్ల బ్యానర్లు దర్శనమిస్తున్నాయి. 'ఈ షాపులో క్వాటర్ కొంటే.. మందు తోపాటు ఓ గుడ్డు, ఓ గ్లాసు, ఓ వాటర్ ప్యాకెట్ ఫ్రీ' అని బ్యానర్లు పెట్టారు. లిక్కర్ సేల్స్ పెంచుకోవడానికి వైన్ షాపుల నిర్వాహకులు ఈ ప్లాన్ వేశారని తెలుస్తోంది. ఈ ఆఫర్ ప్రకటించిన తర్వాత ఆయా షాపుల్లో లిక్కర్ సేల్స్ పెరిగాయని అంటున్నారు.ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని.. రెండు కంటే ఎక్కువసార్లు కేసులు నమోదైతే.. లైసెన్స్ రద్దు చేస్తామని ఏకంగా సీఎం వార్నింగ్ ఇచ్చారు. దీంతో పెట్టుబడి పోనూ లాభాలు రావాలంటే ఈ తిప్పలు తప్పడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. ఎలాగైనా సేల్స్ పెంచుకొని లాభాలు సాధించాలని ఆరాటపడుతున్నారు.

# భారత్-ఆసీస్ తొలి టెస్టులో రోహిత్ ఆడతాడా లేదా?... కీలక అప్‌డేట్ ఇదే!

## జట్టుతో కలిసి ఆస్ట్రేలియా బయలుదేరనున్న కెప్టెన్

## జట్టుతోనే ఉన్నా ఫస్ట్ మ్యాచ్ ఆడడంపై ఇంకా రాని క్లారిటీ

## భార్య డెలివరీ కోసం ఇంటికి వచ్చి తిరిగి వెళ్లే అవకాశం



**హైదరాబాద్ పెన్ పవర్:** బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య ఈ నెల 22 నుంచి జరగనున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ అందుబాటులో ఉండకపోవచ్చంటూ కొన్ని రోజులుగా జోరుగా ఊహాగానాలు వెలువడుతున్నాయి. దీనిపై కొంత క్లారిటీ వచ్చింది. వ్యక్తిగత కారణాలతో తొలి టెస్టుకు దూరమవ్వాలని రోహిత్ తొలుత భావించినప్పటికీ... తాజాగా మనసు మార్చుకున్నట్టు తెలుస్తోంది. నవంబర్ 10న (ఆదివారం) ఆస్ట్రేలియా బయలుదేరనున్న భారత జట్టు తొలి బ్యాచ్ ఆటగాళ్లలో కెప్టెన్ కూడా ఉంటాడని 'ఇండియా టుడే' కథనం పేర్కొంది. "రోహిత్ ఆదివారం కొందరు ఆటగాళ్లతో కలిసి ఆస్ట్రేలియాకు వెళ్లనున్నాడు. మిగిలిన ఆటగాళ్లు మరో బ్యాచ్‌గా సోమవారం బయలుదేరుతారు. ఆటగాళ్లందరినీ ఒకే కమర్షియల్ విమానంలో పంపించడం బీసీసీఐకి కుదరలేదు. అందుకే రెండు బ్యాచ్‌లుగా ఆటగాళ్లు ఆస్ట్రేలియా వెళుతున్నారు" అని పేర్కొంది. అయితే తొలి మ్యాచ్ సమయంలో రోహిత్ శర్మ జట్టుతోనే ఉంటాడని తెలుస్తున్నా.. మ్యాచ్‌లో ఆడడం నిర్ధారణ కాలేదు. వ్యక్తిగత కారణంతో రోహిత్ ఇంటికి వెళ్లి తిరిగి రావచ్చని కథనం పేర్కొంది. కాగా పెర్త్ వేదికగా నవంబర్ 22న భారత్ - ఆస్ట్రేలియా జట్ల మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కానుంది.కాగా రోహిత్ శర్మ భార్య రితికా ప్రస్తుతం నిండు గర్భిణి. రెండవ బిడ్డకు ఆమె జన్మనివ్వబోతున్నారు. డెలివరీ సమయంలో దగ్గర ఉండాలని రోహిత్ శర్మ భావిస్తున్నాడు. ఈ విషయంపై బీసీసీఐకి ముందే సమాచారం అందించాడు. అయితే కీలకమైన తొలి మ్యాచ్‌లో కెప్టెన్ రోహిత్ కచ్చితంగా ఆడాలని టీమిండియా మాజీ దిగ్గజం సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. రోహిత్ శర్మ ఒకటి కంటే ఎక్కువ మ్యాచ్‌ల్లో అందుబాటులో లేకుండా పోయేట్టయితే... వైస్ కెప్టెన్ బుమ్రాను సిరీస్ మొత్తానికి కెప్టెన్‌గా ప్రకటించాలని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రోహిత్ ఆస్ట్రేలియా వెళ్లబోతున్నట్టు క్లారిటీ వచ్చింది.

# బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ.. కోహ్లిని ఊరిస్తున్న 13 రికార్డులు ఇవే



**హైదరాబాద్ పెన్ పవర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ.. ప్రస్తుతం భారత జట్టు దృష్టి మొత్తం ఈ సిరీస్ మీదే ఉంది. టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ కు చేరాలంటే ఆస్ట్రేలియాపై ఈ సిరీస్ ను భారీ తేడాతో గెలవాల్సి ఉంటుంది. ఈ టోర్నీలో ఆస్ట్రేలియా హాట్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. సొంతగడ్డపై కానుండడం కంగారులకు కలిసి రానుంది. మరోవైపు టీమిండియా పేలవ ఫామ్ లో ఉంది. ముఖ్యంగా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఫామ్ భారత జట్టును కలవరానికి గురి చేస్తోంది. ఐదు టెస్టులు జరగనున్న ఈ సుదీర్ఘ టోర్నీలో కోహ్లి ఫామ్ లోకి వస్తే 13 రికార్డ్స్ బ్రేక్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

1) ఆస్ట్రేలియా గడ్డపై కోహ్లి ఇప్పటివరకు కోహ్లి 1352 పరుగులు చేశాడు. 1809 పరుగులతో భారత దిగ్గజ బ్యాటర్ సచిన్ టెండూల్కర్ టాప్ లో ఉన్నాడు. విరాట్ ఈ సిరీస్ లో మరో 458 పరుగులు చేస్తే ఆసీస్ గడ్డపై అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాడిగా నిలుస్తాడు.

2) ఆస్ట్రేలియా గడ్డపై 6 సెంచరీలతో విజిటింగ్ ఆటగాళ్లలో కోహ్లి మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. హాబ్స్ (9) హమ్మండ్ (7) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. కోహ్లి మరో నాలుగు సెంచరీలు కొడితే ఆసీస్ గడ్డపై అత్యధిక సెంచరీలు చేసిన విజిటింగ్ సరికొత్త చరిత్ర సృష్టిస్తాడు.

3) ఆస్ట్రేలియాలోని అడిలైడ్ గ్రౌండ్ లో కోహ్లి 509 పరుగులు చేశాడు. అడిలైడ్ లో జరగబోయే టెస్టులో కోహ్లి మరో 92 పరుగులు చేస్తే ఒక గ్రౌండ్ లో కంగారూల గడ్డపై అత్యధిక పరుగులు చేసిన విజిటింగ్ ఆటగాడిగా విరాట్ నిలుస్తాడు. జాక్ హాబ్స్ 601 పరుగులతో టాప్ లో ఉన్నాడు.

4) ఆసీస్ గడపై కోహ్లి ఇప్పటివరకు 30 సార్లు 50 పైగా స్కోర్లు చేశాడు. మరో 5 సార్లు 50 కి పైగా పరుగులు చేస్తే.. కంగారూల గడ్డపై అత్యధిక 50 పైకి పైగా పరుగులు చేసిన విజిటింగ్ ఆటగాడిగా విరాట్ రెండో స్థానానికి చేరుతాడు. తొలి రెండు స్థానాల్లో హెయిన్స్ (34), రిచర్డ్స్ (42) ఉన్నారు.

5) ఆసీస్ గడ్డపై కోహ్లి ఇప్పటివరకు 3426 పరుగులు చేశాడు. మరో 76 పరుగులు చేస్తే ఆస్ట్రేలియాపై 3500 పరుగులు చేసిన తొలి భారత ఆటగాడిగా నిలుస్తాడు.

6)) ఆస్ట్రేలియాలోని అడిలైడ్ గ్రౌండ్ లో కోహ్లి 5 సెంచరీలు కొట్టాడు. మరో సెంచరీ చేస్తే కంగారూల గడ్డపై ఒకే గ్రౌండ్ లో అత్యధిక సెంచరీలు చేసిన విజిటింగ్ ఆటగాడిగా విరాట్ అగ్ర స్థానానికి చేరతాడు. జాక్ హాబ్స్ మెల్ బోర్న్ లో 5 సెంచరీలతో కోహ్లితో సమానంగా ఉన్నాడు.

7) ఆస్ట్రేలియాలో కోహ్లి ఇప్పటివరకు 151 బౌండరీలు బాది భారత్ తరపున అత్యధిక ఫోర్లు కొట్టిన ఆటగాళ్ల లిస్టులో మూడో స్థానంలో నిలిచాడు. సచిన్ 209 బౌండరీలతో టాప్ లో ఉన్నాడు. కోహ్లి ఈ సిరీస్ లో 59 ఫోర్లు కొడితే సచిన్ ను అధిగమించి అగ్ర స్థానానికి చేరుకుంటాడు.

8)ఆస్ట్రేలియాపై కోహ్లి అన్ని ఫార్మాట్ లలో ఇప్పటివరకు 97 మ్యాచ్ లు ఆడి కంగారూల జట్టుపై అత్యధిక మ్యాచ్ లు ఆడిన ఆటగాళ్లలో మూడో స్థానంలో నిలిచాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తొలి మూడు టెస్ట్ మ్యాచ్ లు ఆడితే ఆస్ట్రేలియాపై 100 మ్యాచ్ లు పూర్తి చేసుకొని సచిన్ (110) తర్వాత ఈ ఘనత సాధించిన రెండో ప్లేయర్ గా విరాట్ నిలుస్తాడు.

9) ఆస్ట్రేలియాపై కోహ్లి మరో నాలుగు ఫోర్లు కొడితే 500 బౌండరీలు పూర్తి చేసుకున్న మూడో ప్లేయర్ గా అవతరిస్తాడు. ప్రస్తుతం కోహ్లి ఖాతాలో 496 ఫోర్లున్నాయి. ఈ లిస్టులో సచిన్ (764), లారా (550) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు.

10) కోహ్లి మరో 5 సిక్సర్లు కొడితే అంతర్జాతీయ క్రికెట్ లో ఆస్ట్రేలియాపై అత్యధిక సిక్సర్లు కొట్టిన రెండో ఆటగాడిగా నిలుస్తాడు. తొలి రెండు స్థానాల్లో రోహిత్ శర్మ (133) గేల్ (64) ఉండగా.. కోహ్లి ఖాతాలో 60 సిక్సర్లు ఉన్నాయి.

11) కోహ్లి మరో 5 సెంచరీలు చేస్తే ఆస్ట్రేలియాపై అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాడిగా కోహ్లి చరిత్ర సృష్టిస్తాడు. సచిన్ 20 సెంచరీలతో .. కోహ్లి 16 సెంచరీలతో తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నారు.

12)కోహ్లి మరో 9 క్యాచ్ లు అందుకుంటే ఆస్ట్రేలియాపై అన్ని ఫార్మాట్ లలో 75 క్యాచ్ లు అందుకున్న తొలి ప్లేయర్ గా అవతరిస్తాడు. ద్రవిడ్ (63), ఇయాన్ బోథమ్ (62) వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు.

13) రోహిత్ శర్మతో కోహ్లి మరో 417 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పితే ఆస్ట్రేలియాపై ఈ జోడీ 2000 పరుగులను నెలకొల్పుతుంది. ప్రస్తుతం రోహిత్-కోహ్లి జోడీ 1583 పరుగులతో ఆరో స్థానంలో ఉన్నారు.

# అనుపమ.. చీరలో చందమామ..

**హైదరాబాద్ పెన్ పవర్:** మలయాళ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ ప్రకృతి మధ్య విహరిస్తూ అందమైన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది. అభిమానులకు అమ్మడు తన కొత్త లుక్‌ను పరిచయం చేసిన విధానం చాలా డిఫరెంట్ గా ఉంది. అందమైన చీరలో ప్రకృతి సోయగాల మధ్య ఆమె హాయిగా నవ్వులు చిందిస్తూ కనిపిస్తుండటంతో ఈ ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. అనుపమ తన చిరునవ్వుతోనే ఎట్రాక్ట్ చేస్తోంది. ఇక ఆమె చీర అందానికి పెద్ద ఎత్తున పాజిటివ్ రియాక్షన్స్ వస్తున్నాయి. ఈ ఫోటోల్లో అనుపమ చెట్లతో కూడిన ప్రదేశంలో ఉత్సాహంగా, ఆహ్లాదంగా విహరిస్తూ కనిపించారు. ఆమె చీర, ఆ చీరపై పడిన పగటిపొద్దు కిరణాలు ఆమె అందాన్ని మరింత మెరిపిస్తున్నాయి. అలా సాంప్రదాయబద్ధమైన చీరలో తన అందాన్ని ఎలివేట్ చేస్తూ అనుపమ చూపిన నవ్వులు నెటిజన్లకు కనువిందుగా మారాయి."కాదల్ ముగమ్ కండుకోండేన్" అంటూ అనుపమ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అవుతున్నాయి. ఆమె చీరలో ఈ అందమైన ఫోటోలు చూసిన అభిమానులు కాస్తా ఔరా అనకుండా ఉండలేకపోతున్నారు. ప్రాచీన గమకాలు ఉన్న ఈ చీరలో ఆమె అందం ఒక సరికొత్తగా మెరిసిపోతోంది. ఇక అనుపమ తాజా ప్రాజెక్టులు పరిశీలిస్తే, "టిల్లు స్క్వేర్" సినిమాలో తన గ్లామర్ పాత్రతో కొత్తదనం చూపించి, ప్రేక్షకులను ఎట్రాక్ట్ చేశారు.అనుపమ ఇటీవల రెగ్యులర్ కమర్షియల్ పాత్రలు కాకుండా ప్రాధాన్యత ఉన్న పాత్రలను మాత్రమే ఎంపిక చేసుకుంటూ సుదీర్ఘ కెరీర్ కోసం అడుగులు వేస్తున్నారు. గ్లామర్‌తో పాటు, కథానాయకిగా విలువైన పాత్రలను పోషించాలనే ఆమె దృక్పథం అభిమానులకు ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం అనుపమ తెలుగులో పాన్ ఇండియా సినిమాల్లో నటించడానికి సిద్ధమవుతున్నారు.బాలీవుడ్‌లోనూ అవకాశాల కోసం ఆలోచిస్తున్న అనుపమ, త్వరలో మరిన్ని కొత్త సినిమాల్లో కనపడతారని అభిమానులు ఆశాభావంతో ఉన్నారు. ఇక ప్రస్తుతం ఆమె చేతిలో 4 మలయాళం సినిమాలు ఉన్నాయి. అలాగే మూడు తమిళ సినిమాలు ఉన్నాయి. మరి ఆ సినిమాలు అనుపమకు ఎలాంటి విజయాన్ని అందిస్తాయో చూడాలి.



ఆకాంక్ష పూరి స్టైల్ జర్నీ స్ఫూర్తిదాయ కంగా ఉంది





ఆకాంక్ష పూరి స్టైల్ జర్నీ స్ఫూర్తిదాయ కంగా ఉంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com